


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక :116 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 29 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :116 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 29 DECEMBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



# జగన్... మీ వాళ్లను కంట్రోల్ చేసుకో..

## నా సహనాన్ని పరీక్షించవద్దు

- గాలివీడు ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన పవన్
- సిబ్బందికి ధైర్యం చెప్పిన డిప్యూటీ సీఎం
- వైసీపీ నేతలకు స్పష్టమైన వార్నింగ్
- అవసరమైతే కడపలోనే తిష్టవేసి మిమ్మల్ని సరిచేస్తా అంటూ ఫైర్



పెన్ పవర్ డెస్క్:అన్నమయ్య జిల్లా గాలివీడు గ్రామంలో నిన్న ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి దాడి చేసి తీవ్రంగా గాయపర్చడం తెలిసిందే. జవహర్ బాబు ప్రస్తుతం కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇవాళ కడప వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రిమ్స్ లో ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించారు.
అనంతరం ఆయన వివరాలు 2లో..



# ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు...

## 11 కి.మీ మేర సాగిన అంతిమ యాత్ర

## పాడె మోసిన రాహుల్ గాంధీ



- ఢిల్లీలోని నిగంబోధ్ ఘాట్ లో ముగిసిన అంత్యక్రియలు
- సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు
- అంత్యక్రియలకు హాజరైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని

వివరాలు 2లో..

## డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు...

# అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు

- ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసగాళ్ల బెదిరింపులు
- పలువురి నుంచి కోట్ల రూపాయలు వసూలు
- సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందన్న డీజీపీ
- ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిజిటల్ అరెస్ట్. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు
ఎక్కువవుతున్నాయి. వివరాలు 2లో..

## తెలంగాణకు తిరుమల షాక్.. సిఫార్సు లేఖపై నిర్ణయం తీసుకోలేదన్న ఈవో



పెన్ పవర్ డెస్క్:తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతి నిధుల సిఫారసు లేఖలను స్వీకరి స్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు వివరాలు 2లో..

# నేను ఎక్కడికీ పారిపోలేదు

- లాయర్ల సూచన మేరకు మీడియా ముందుకు రాలేదన్న పేర్ని నాని
- పోలీసు విచారణ కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువయిందని అసహనం
- తనను, తన కుమారుడిని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:తాను పారిపోయానని తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. 15వ తేదీ నుంచి మూడు రోజుల పాటు మచిలీపట్నంలోనే ఉన్నానని... తన లాయర్ల సూచన మేరకే మీడియా ముందుకు రాలేదని చెప్పారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ వివరాలు 2లో..




# వైద్య ఆరోగ్య శాఖలో కీలక ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం

- వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు పచ్చజెండా
- 104 అంబులెన్స్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు




పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖలో పలు కీలక ప్రతిపాదనలకు ఆయన ఆమోదం తెలిపారు. 190 కొత్త 108 వాహనాల వివరాలు 2లో..

# నవంబరు నెలలో తిరుమల శ్రీవారి ఆదాయం రూ.113 కోట్లు

- గత నెలలో వెంకన్నను దర్శించుకున్న 20.37 లక్షల మంది భక్తులు
- తలనీలాల మొక్కు సమర్పించుకున్న వారి సంఖ్య 7.31 లక్షలు
- వివరాలు వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

పెన్ పవర్ డెస్క్:నవంబరు నెలలో తిరుమల శ్రీవారికి హుండీ ద్వారా రూ.113 కోట్ల ఆదాయం వచ్చిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. గత నెలలో స్వామివారిని రూ.20.37 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని, 97 లక్షల లడ్డూలు విక్రయించామని వివరించారు. 7.31 లక్షల మంది భక్తులు వెంకటేశ్వరస్వామి వారికి తలనీలాల మొక్కు సమర్పించుకున్నారని... 19.74 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారని బీఆర్ నాయుడు తెలిపారు.

### గరుడాద్రి పర్వతానికి కొత్త వెలుగులు

కాగా, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆదేశాలతో గరుడాద్రి పర్వత శ్రేణుల వద్ద టీటీడీ విద్యుత్ సిబ్బంది ఆకర్షణీయమైన లైటింగ్ ఏర్పాటు చేశారు. గరుడాద్రి పర్వతం... తిరుమల వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయి

### -నేడు ఆయన వర్ధంతి




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఈయన భారత అంతరిక్ష పరిశోధనకు మూల పురుషుడు. అందుకే ఈయన పేరుమీద అంటే విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఉంది. ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం. ఇది భారత ఉపగ్రహ కార్యక్రమానికి చెందిన అంతరిక్ష వాహనాల (శాటిలైట్స్)ను తయారు చేస్తుంది.

ఈ కేంద్రం కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉంది. ఈ కేంద్రం 1962 లో తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషనుగా మొదలైంది. 1971 డిసెంబరు 30న భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడైన డా. విక్రం సారాభాయ్ మరణం తర్వాత, ఈ కేంద్రానికి ఆయన పేరు పెట్టారు. ఈ కేంద్రంలోనే సౌండింగు రాకెట్లు, రోహిణి, మేనక లాంచర్లు, ఎస్సెల్వీ, ఏఎస్సెల్వీ, పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి మార్క్ 3 మొదలైన వాహక నౌకల రూపకల్పన కేంద్రమిది. విక్రమ్ సారాభాయి గత 1919 ఆగస్టు 12వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో జన్మించారు. వారి కుటుంబం ధనవంతులైన వ్యాపారస్తుల కుటుంబం. ఆయన తండ్రి అంబాలాల్ సారాభాయ్ అక్కడ పేరు పొందిన పారిశ్రామికవేత్త. ఆయనకు అక్కడ ఎన్నో మిల్లులు ఉండేవి. అంబాలాల్, సరళా దేవి దంపతులకు కలిగిన ఎనిమిది మంది సంతానంలో విక్రం సారాభాయ్ ఒకడు.

తన ఎనిమిది మంది పిల్లలను చదివించడానికి విక్రం సారాభాయి తల్లి మాంటిస్సోరీ తరహాలో ఒక ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసింది. వీరి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉండటం మూలాన వారింటికి మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, మరియు జవహర్‌లాల్ నెహ్రూ మొదలైన ఎంతో మంది ప్రముఖులు తరచూ వస్తూ ఉండేవారు. వీరు విక్రం సారాభాయ్ వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం చేశారు. అహమ్మదాబాదులోని గుజరాత్ కళాశాలలో మెట్రిక్ విద్యను పూర్తి చేసుకున్న విక్రమ్ సారాభాయ్... తరువాత పై చదువుల కోసం ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లారు. 1940వ సంవత్సరంలో అక్కడ నాచురల్ సైన్సెస్‌లో, ట్రిపోస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం కావటంతో భారతదేశానికి తిరిగివచ్చిన విక్రమ్ సారాభాయ్... బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సర్ సీ.వీ.రామన్ పర్యవేక్షణలో కాస్మిక్ కిరణాలపై పరిశోధన మొదలుపెట్టారు. తదనంతరం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత 1945వ సంవత్సరంలో తిరిగీ కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వెళ్లి పీహెచ్‌డీ పట్టాను సాధించుకుని 1947లో తిరిగి భారత్ చేరుకున్నారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినపుడు... భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమేగాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూకు వివరించి, ఆయనను ఒప్పించారు. ఆ పిమ్మట భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (ఐఎన్‌సీఓఎస్‌పీఏఆర్) సెంటర్‌ను ఆయన ఏర్పాటు చేశారు. తదనంతరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపచేసింది.

'భారత అంతరిక్ష రంగ పితామహుడు'గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగానూ అర్థవంతమైన పాత్ర పోషించగలగాలంటే, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పి, ఆ దిశగా కృషి చేసిన సారాభాయ్ 1971, డిసెంబరు 30వ తేదీన పరమపదించారు.

# జగన్... మీ వాళ్లను కంట్రోల్ చేసుకో... నా సహనాన్ని పరీక్షించవద్దు

- మొదటి పేజీ తరువాయి

గాలివీడు గ్రామానికి చేరుకున్నారు. దాడి జరిగిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి దాడి చేయడానికి దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యంగా పనిచేసుకోవాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. ఎవరైనా సరే ఏ ఒక్క ప్రభుత్వ అధికారిపై జులుం చేసినా, ఇష్టంవచ్చినట్టు మాట్లాడినా మా సమాధానం కరాఖండీగా ఉంటుంది అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నాను కాబట్టి పద్ధతిగా, ఎంతో జాగ్రత్తగా మాట్లాడుతున్నాను.... నా సహనాన్ని పరీక్షించవద్దు అని పేర్కొన్నారు. ఒకవైపు రాయలసీమ యువత ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు పోతుంటే, మరోవైపు మీరు దాడుల సంస్కృతి కొనసాగిస్తారా? అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇవాళ మేం అధికారులకు ధైర్యం ఇవ్వడానికి వచ్చాం. ఇక నుంచి వైసీపీ వాళ్లు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడకపోయినా, సామాజిక మాధ్యమాల్లో ఇష్టం వచ్చినట్టు పిచ్చి కూతలు కూసినా, ఇలా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి దాడులకు పాల్పడినా పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. జగన్... ధర్నాలు అని కల్లబొల్లి కబుర్లు చెప్పడం కాదు... మీ నాయకులను నిగ్రహంతో ఉండమని చెప్పు. సుదర్శన్ రెడ్డి మనుషులకు చెబుతున్నా... మీరు మళ్లీ ఇలాంటి పిచ్చి వేషాలు వేస్తే నేను కడపలో తిష్ట వేస్తాను. అవసరమైతే నా క్యాంప్ ఆఫీసును కడపలోనే ఏర్పాటు చేసుకుని, మిమ్మల్ని సరిచేసేంతవరకు ఇక్కడ్నించి కదలను. రాయలసీమ ఏ ఒక్కరి జాగీరు కాదు... ఏ ఒక్కరి కోట కాదు. మీ ఇష్టానుసారం వచ్చి గవర్నమెంటు ఆఫీసుల్లో దాడులు చేస్తాం, నోటికొచ్చినట్టు మాట్లాడతాం అంటూ చూస్తూ ఊరుకునేది లేదు. అన్ని పరిస్థితులకు రాటుదేలి ఇక్కడవరకు వచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా వ్యవహరించడం లేదు. మేం చాలా సంయమనంతో ఉన్నాం... మా సహనాన్ని పరీక్షించవద్దు. గత ఐదేళ్లలో మీరేం చేసినా చెల్లిందేమో కానీ, ఇంకా మీరు ఆధిపత్య ధోరణితో వ్యవహరించాలనుకుంటే ఇక నడవదు. ఎంపీడీవో జవహర్ బాబుపై దాడి చేసిన 15 మందిని పట్టుకెళ్లి బొక్కలో పెట్టేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదు" అంటూ పవన్ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

# ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు...

పెన్ పవర్ డెస్క్:మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగంబోధ్ ఘాట్ లో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలను పూర్తి చేశారు. సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలను నిర్వహించారు. మన్మోహన్ సింగ్ పాడెను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోశారు. శనివారం (డిసెంబర్ 28) ఉదయం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైన అంతిమయాత్ర నిగమ్‌బోద్ ఘాట్ వరకు 11 కిలో మీటర్ల మేర సాగింది

అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కడ్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, త్రివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. పలువురు విదేశీ ప్రముఖులు కూడా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వీరిలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ వాంగ్ చుక్ కూడా ఉన్నారు.

92 ఏళ్ల మన్మోహన్ సింగ్ మొన్న రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. పదేళ్ల పాటు ప్రధానిగా దేశానికి సేవలందించిన మన్మోహన్... ఆర్బీఐ గవర్నర్ గా, పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు.

# నేను ఎక్కడికీ పారిపోలేదు

- మొదటి పేజీ తరువాయి

ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గోడౌన్ లో బియ్యం బస్తాలు తగ్గాయని చెపితే... దానికి నగదు చెల్లించామని... అయినా కక్ష కట్టి తమపై కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. ఏదీ తేలక ముందే తనను దొంగ అంటున్నారని చెప్పారు. పోలీసు విచారణ కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువయిందని అసహనం వ్యక్తం చేశారు. జనవరి 2వ తేదీలోగా తనను, తన కుమారుడిని అరెస్ట్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారని పేర్ని నాని చెప్పారు. ఈ నెల 30వ తేదీన బెయిల్ పిటిషన్ పై తీర్పు ఉన్నందున అన్ని విషయాల గురించి మాట్లాడలేకపోతున్నానని తెలిపారు. తమ అధినేత జగన్ కంటే ఎక్కువగా తనను టార్గెట్ చేస్తున్నారని చెప్పారు.

# వైద్య ఆరోగ్య శాఖలో కీలక ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

కొనుగోలుకు పచ్చజెండా ఊపారు. ఇందుకు రూ.60 కోట్ల వ్యయం కానుంది. 108 డ్రైవర్లకు జీతంతో పాటు అదనంగా రూ.4 వేలు ఇచ్చే విధానాన్ని మళ్లీ తీసుకురావాలని సీఎం నిర్ణయించారు. పేదలు ఆసుపత్రుల్లో చనిపోతే వారి మృతదేహాలను తరలించే మహాప్రస్థానం వాహనాల సంఖ్యను మరింత పెంచేందుకు ఆమోదం తెలిపారు. ఇక, ఎన్టీఆర్ బీమా విధానంలో రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించే పథకం అమలు చేయాలన్న ప్రతిపాదనకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. ప్రస్తుతానికి ట్రస్టు విధానంలో ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాన్ని బీమా విధానంగా మలిచేందుకు ఉన్న అవకాశాలపై నేటి సమీక్షలో చర్చించారు. గ్రామాల్లో వైద్య సేవలు అందించేందుకు 104 అంబులెన్స్ ల వ్యవస్థను మళ్లీ బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ అంబులెన్స్ ల్లో ల్యాబ్ టెక్నీషియన్ ను నియమించి, పలు రకాల వైద్య పరీక్షలు చేసే సౌకర్యాన్ని మళ్లీ కల్పించాలన్న ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించినట్టు తెలుస్తోంది. అదే సమయంలో... 108, 104, ఎన్టీఆర్ బీమా పథకం సేవలను ఒకే కాల్ సెంటర్ ద్వారా నిర్వహించాలన్న ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చనుంది. ఈ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు నేటి సమీక్షలో అధికారులతో చర్చించారు.

ఇక, ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై శ్రద్ధ చూపించాలని, 104 వాహనాల ద్వారా రక్త పరీక్షలు, ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించే విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వమే ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి హెల్త్ కార్డులు ఇచ్చే విధానం తీసుకువస్తే మంచి ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు. వైద్య రంగంలో ఏఐ సాంకేతికత సేవలు ఉపయోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి రావాల్సిన అవసరం లేకుండా, టెక్నాలజీ ద్వారా వైద్య సాయం పొందే విధానం రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.

# తెలంగాణకు తిరుమల షాక్.. సిఫార్సు లేఖపై నిర్ణయం తీసుకోలేదన్న ఈవో

- మొదటి పేజీ తరువాయి

స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. మీడియాలో అలా ప్రచారం జరుగుతోందని.. కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించకపోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు.

తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ లీడర్ల లేఖలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.

# నవంబరు నెలలో తిరుమల శ్రీవారి ఆదాయం రూ.113 కోట్లు

- మొదటి పేజీ తరువాయి

నుంచి తిరుపతికి వచ్చే మొదటి ఘాట్ రోడ్డు చివరలో ఉంటుంది. గత ఐదేళ్లుగా అక్కడ లైట్లు లేవని తెలుస్తోంది. ఇటీవలే టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ నాయుడు దీనిపై దృష్టి సారించారు. తాజాగా విద్యుత్ సిబ్బంది ఇక్కడ లైట్లు ఏర్పాటు చేయడంతో గరుడాద్రి పర్వతం వెలుగులు విరజిమ్ముతోంది. అంతేకాదు. ఘాట్ రోడ్డును ఆనుకుని ఉండే వినాయక ఆలయం వద్ద ట్రయల్ రన్ కింద ఆరు ఫోకస్ లైట్లను ఏర్పాటు చేశారు.

# డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు... అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు

- మొదటి పేజీ తరువాయి


ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని అన్నారు. గంజాయి కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని గిరిజనులకు చెబుతున్నామని డీజీపీ వెల్లడించారు.

ఇక, దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని వివరించారు. నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రంలా ఉపయోగపడుతుందని తెలిపారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ చొరబడడం పట్ల విచారణ జరుపుతున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. భూ కబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని స్పష్టం చేశారు.

# విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు... తెలుగువారందరికీ గర్వకారణం: సీఎం చంద్రబాబు

- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలపై ఎక్స్ వేదికగా స్పందించిన చంద్రబాబు
- మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని పిలుపు
- తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు అద్వితీయ త్యాగం చేశారన్న ముఖ్యమంత్రి
- ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం అభినందనీయం అన్న సీఎం




విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభలపై సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని పిలుపునిచ్చారు. ఆ లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం అనేది ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం అన్నారు.

ఇక ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులు అందరికీ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ మహాసభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ... నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## నేను ఈ వ్యక్తికి ఫ్యాన్ అయ్యాను

ఏపీ ముఖ్యమంత్రిని ఇమిటేట్ చేసిన ఒక వ్యక్తి వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియో ఏపీ మంత్రి నారా లోకేశ్ వరకు చేరింది. ఈ వీడియోను తన ఎక్స్ ఖాతా ద్వారా షేర్ చేసిన లోకేశ్... తాను ఈ వ్యక్తికి ఫ్యాన్ అయ్యానని చెప్పారు. చంద్రబాబు మాదిరి కనిపించడానికి, మాట్లాడేందుకు ఎంత కష్టపడ్డాడో చూడండని అన్నారు.

ఇటీవల ఒక పెళ్లి వేడుకకు ఒక మిమిక్రీ ఆర్టిస్టు అచ్చం చంద్రబాబు వేషధారణలో వచ్చారు. వేదికపైకి వచ్చి అందరికీ విక్టరీ సింబల్ చూపించారు. చంద్రబాబు మాదిరే మాట్లాడుతూ అక్కడున్న అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు.

# మురుగునీరు తొలగించాలి-జనసేన అధ్యక్షుడు సిద్దు



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ముందు ఉన్న చెరువులో వ్యర్థాలు పెరిగిపోవడంతో మురుగునీరు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కే సిద్దు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల ముందు ఉన్న చెరువులో మురుగునీరు పేరుకుపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉందని దీంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆయన అన్నారు. చెరువులో మురుగునీరు, వ్యర్థాలు బయటికి పోయే అవకాశం లేకపోవడంతో చెరువు వెంబడి వెళ్లే ప్రయాణికులు, పాదచారులు చెడు వాసన భరించలేకపోతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో వ్యర్థాలు, మురికినీరు బయటకు పోయే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.


# పెన్ పవర్

ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు





# భమిడి గిరిజా రమాదేవికి ఉత్తమ విసిఓ అవార్డు

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 28 :** జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్ లెవెల్ ఉత్తమ విసిఓ అవార్డును వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా చైర్మన్ భమిడి గిరిజా రమాదేవి కన్స్యూమర్,సివిల్ సప్లైఎస్శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చే వీరపాండ్యన్ కమీషనర్ కన్స్యూమర్ అఫైర్స్ అండ్ సివిల్ సప్లయస్ వారి సమక్షంలో అందుకున్నారు.గత 35 సంవత్సరాల నుండి ఎన్నో ఉత్తమసేవలను అందించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 23 జిల్లాలలో 950 మండలాలలో 3500 పైగా సభలు సదస్సులు సెమినార్లు వినియోగసంఘాల స్థాపన ప్రత్యేకంగా మహిళా సంఘాలు హైస్కూల్స్ కాలేజీలలో కన్స్యూమర్ క్లబ్బులు స్థాపన రాష్ట్ర కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యురాలిగా రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా అనేకసేవలందించారు.అనేక జాతీయ సెమినార్లు వర్క్షాప్లకు హాజరయ్యారు. రమాదేవి కి అవార్డు రావటం పట్ల జిల్లా కన్స్యూమర్ కమిషన్ అధ్యక్షులు(జడ్జ్)చెరుకూరి రఘుపతి వసంత కుమార్ కమిషన్ మెంబెర్స్ చెక్కా సుశీ, చాగంటి నాగేశ్వరావు,జిల్లా సివిల్ సప్లై అధికారిని ప్రసన్న కాకినాడ కన్స్యూమర్ కౌన్సిల్ కార్యదర్శి పటమట రఘురామరావు జిల్లా వినియోగ సమాచారకేంద్ర కన్వీనర్ శివమూర్తి పలువురు జిల్లా అధికారులు,ప్రముఖులు స్వచ్ఛంద సంస్థలు అభినందనలు తెలిపారు.

# పన్నులు చెల్లించని దుకాణదారుల షాప్ లు సీజ్




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 28 :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పన్నులు చెల్లించకుండా మొండి బకాయిదారులుగా ఉన్న వారిపై నగరపాలక అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఆస్తి, ఇంటి పన్ను బకాయిదారులకు నోటీసులు కూడా అందజేశారు. వాటికి కూడా స్పందించని వారిపై చర్యలు చేపడుతున్నారు. ఇంటి కుళాయి కనెక్షన్ల తొలగింపుతో పాటు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపులకు అద్దెచెల్లించని వాటిని సీజ్ చేస్తున్నారు. ఇప్పటికే కాకినాడ నగరంలోని పలు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లోని దుకాణదారులకు పన్ను నోటీసులు ఇవ్వడంతో పాటు మొండిబకాయిదారుల షాపులను సీజ్ చేస్తున్నారు.



# జనసేన భీమా చెక్కు అందజేత

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 28:** గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు నాతిపం వీరబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. నాతిపం వీరబాబు జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జనసేన క్రియాశీలక సభ్యులకు ప్రవేశపెట్టిన రూ.5 లక్షల భీమా ను శనివారం రాజానగరం నియోజకవర్గంలో జరిగిన క్రియాశీలక సభ్యుల చెక్ లు పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరపాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో వీరబాబు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, నల్లల శివ తదితరులు ఉన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి



● డాక్టర్ కొండా నరసింహారావు



**గంగవరం /గోకవరం, పెన్ పవర్ ,డిసెంబర్ 28:** విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ప్రముఖ అఖండ శంఖారావం ఇవ్వగల ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ప్రొటెక్షన్ ఎస్పీ డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగాదేవి సూచించారు. శనివారం గోకవరం మండలం కొత్తపల్లి లో గల ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఆడిటోరియం లో సూసియో ఎథికల్ ట్రైనింగ్ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నరసింహారావు అలివేలు మంగాదేవి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ తాను కూడా మారుమూల గ్రామంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తల్లిదండ్రులు గురువులు నేర్పిన నైతిక విలువలతో కూడిన విద్యను నేర్చుకోవడం వల్ల నేడు ఈ స్థానంలో ఉండడం జరిగిందని వివరించారు తమ దంపతులు ఏకధాటిగా 20 నిమిషాల పాటు శంఖానాదం చేయడం ద్వారా భగవంతుని యొక్క కృపని అన్నారు. నేటి యువతకు విద్యుత్ తో పాటు నైతిక విలువలు ఉండాలని , ఎవరైతే వినయంతో కూడిన ఎవరైతే వినయముతో కూడిన విద్యను నేర్చుకుంటారో వారు అత్యుత్తమ స్థానానికి చేరుకుంటారన్నారు. కళాశాల చైర్మన్ కార్యదర్శి పి కనకరాజు నాగమణి మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలను తల్లిదండ్రులను గురువులను సీనియర్ విద్యార్థులను గౌరవించాలని తద్వారా గౌరవం పొందాలని సూచించారు. సెట్ కార్యక్రమం ద్వారా 12 నెలలలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో చరణీ వాయిస్ ఆఫ్ యూత్ పత్రికను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధ రావు మాట్లాడుతూ ఈ పత్రిక ద్వారా ఆదర్శ విద్యార్థులు అధ్యాపక బృందం మంచి సంఘటనలు, వాక్యాలు, పజిల్స్, పారిశ్రామిక సంబంధించిన విషయాలను పొందుపరచడం జరుగుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులు డాక్టర్ నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులను కళాశాల చైర్మన్, కార్యదర్శి కనకరాజు, నాగమణి దంపతులు కాలేజీ సిబ్బంది ,విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుజిని ,కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం డాక్టర్ పైడిరాజు ,కామేష్, ప్రేమ్ కుమార్, పవన్ ,వలసరెడ్డి ,దీపిక ,దీప్తి, భార్గవి ,ప్రీతి ,సంకీర్తన, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డెక్కి అరిచి గోల చేసినా విద్యుత్తు చార్జీల భారం జగన్ చేసిన అవినీతే

- 1లక్షా29 వేల కోట్లు భారం జగన్ అవినీతి వల్లే : ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్28:**వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ అవినీతి,అసమర్థతతో లక్షా ఇరవై తొమ్మిది వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని,నాడు చేసిన అవినీతి విద్యుత్తు వ్యవస్థను నాశనం చేయడమే కాక ప్రజలపై చార్జీల భారం పడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఈసందర్భంగా వాడపాలెం తన స్వగృహం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీ పీ ఏ) ద్వారా 25 సంవత్సరాలకు యూనిట్ విద్యుత్తు ధర 4.86 రూపాయలకు సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుంటే దాన్ని నిర్వీర్యం చేసి జగన్ అవినీతి కోసం కొత్త దారులు తొక్కారని అన్నారు.గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎనిమిది సార్లు పైగా విద్యుత్ చార్జీలు పెంచారని గుర్తు చేశారు. 2019నుంచి14 వరకు వినియోగదారులపై విద్యుత్తు చార్జీల భారం 32 వేల 166 కోట్ల రూపాయల భారం పడిందని చెప్పారు.విద్యుత్తు సంస్థలపై పెరిగిన అప్పులు 49 వేల 596 కోట్ల రూపాయలు పెరిగాయని తెలిపారు.జగన్ అవినీతి అసమర్థతతో వీ.టీ పీ.ఎస్,కృష్ణపట్నం ధర్మల్ ప్లాంట్ల ఏర్పాటు జాప్యంతో 12 వేల 818 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు.పోలవరం హైడ్రా ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ జాప్యంతో 4 వేల 737 కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు.స్వలపకాలిక విద్యుత్తు కొనుగోళ్ల వల్ల 2 వేల 691 కోట్ల నష్టం అని, ఏడాదికి 7 వేల మెగావాట్ల సోలార్ పవర్ (సెకీ) 3 వందల 85 కోట్ల రూపాయల నష్టం వచ్చిందన్నారు.అప్పులపై వడ్డీ భారం 10 వేల 892 కోట్ల రూపాయల నష్టమన్నారు.ఏపీ డిస్కంలు,ఏపీపిడీసిఎల్ నిర్వహణ వైఫల్యంతో 9 వేల 618 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు.జెన్ కో విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల 3 వేల 135 కోట్ల రూపాయల నష్టం జరిగిందని సత్యానందరావు అన్నారు. అవినీతి చేసి ఆ పాపాన్ని జనం నెత్తిన వేసిన జగన్ నేడు కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నిందించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గిల్లేసి జోల పాడిన చందాన జగన్ రెడ్డి మాటలు ఉన్నాయన్నారు.రోడ్డెక్కి అరిచి గోల చేసినా,ధర్నాలు చేసినా విద్యుత్ చార్జీలు భారం జగన్ పాపమే అని ప్రజలకు తెలుసునని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ. లక్ష విరాళం



**అన్నవరం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** అన్నవరం దేవస్థానం కొండపై నిత్యం వేలాది మంది భక్తులకు అన్నదానం అందిస్తున్న స్వామివారి నిత్యాన్నదాన పథకానికి దాత రూ.లక్ష విరాళాన్ని అందించారు. కాకినాడకు చెందిన పాలూరి వెంకట నమశ్శివాయ దంపతులు ఈ విరాళాన్ని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి. సుబ్బారావుకు శనివారం అందించారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏటా సెప్టెంబర్ 29వ తేదీన తన కుమారుడు ఆర్యుష్ పేరు మీద అన్నదానం జరిపించాల్సిందిగా అధికారులను ఆయన కోరారు.

## వివక్షతకు గురి చేస్తే చర్యలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 28:**సమాజంలో అందరూ సమానమేనని ఎవరినైనా వివక్షత గురి చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. పెంటపాడు మండలం కస్పా పెంటపాడు లో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. అందులో భాగంగా రెవెన్యూ సదస్సు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ కులమత వర్గ బేధం లేకుండా అందరూ సమానమేనని అన్నారు.

గ్రామంలో, అగ్రవర్ణాల వారు, వివక్షతకు గురిచేస్తే, చట్టపర శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. సొసైటీలో ఉన్న వారందకీ సమాన హక్కులను భారత రాజ్యాంగ%శీ% కల్పించిందన్నారు. పౌర హక్కుల సమావేశంలో అధికారులందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో పాల్గొనని అధికారుల పై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని మంగరాజు అన్నారు. సర్పంచ్ పీతలు సత్యనారాయణ మాట్లాడుతూ తమ గ్రామంలో స్మశాన వాటిక స్థలం సమస్య ఉందని దానిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పొట్ల ఏడుకొండలు, తహసిల్దార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చవిటి దిబ్బలు పీసా వైస్ ప్రెసిడెంట్ ఏకగ్రీవం







**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** వై. రామవరం మండలం చవిటి దిబ్బల గ్రామంలో శనివారం పిసా వైస్ ప్రెసిడెంట్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సిడిపిఓ వై. సుధా తెలిపారు.ఏ అధికారుల ఆదేశాల మేరకు శనివారం చవిటి దిబ్బలలో పీసా ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా జర్తా వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని తెలిపారు. పీసా సెక్రటరీగా డి.శరత్ బాబును ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ప్రశాంతంగా ఎన్నిక నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికైన సభ్యులకు గుర్తింపు పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బచ్చల చిన్నమ్మలు, సచివాలయం కార్యదర్శి మంజు భార్గవి, ఇతర అధికారులు,ఆదివాసి సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారని తెలిపారు.


## పదవి విరమణ మహోత్సవం

- ఎంపిడిఓకీ శుభాకాంక్షలు తెలుపుతున్న అడపా నాగరాజు



**టి నరసాపురం, పెన్ పవర్, డిసెంబర్ 27:** మూడు నెలల పరిచయం మూడు తరాలు గుర్తుండిపోయేలా మండల అభివృద్ధికి అధికారులకు తగు సూచనలు సలహాలుఅందచేసిన మహోన్నతవ్యక్తి ఎంపిడిఓ వేంకటేశ్వరరావుఅని జనసేనా మండలపార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు తెలిపారు.ఎంపిడిఓ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపిడిఓ
పదవీ విరమణ మహోత్సవం పంచాయితీ కార్యదర్శి కె లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వేంకటేశ్వరరావు 37సంవత్సరాలు పంచాయితీ రాజ్ శాఖకు విశిష్ట సేవలందించి ఎంపిడిఓగా పదోన్నతిపై టి నరసాపురం వచ్చి ఇక్కడ పదవీ విరమణ చేయడం భాధాకరంగా ఉందన్నారు.పనిచేసిన మూడు నెలల్లోనే అన్ని శాఖల అధికారులకు అత్యంత ఆప్తునిగా ఉంటూ అందరి ఆధారాభిమానాన్ని పొందిన వ్యక్తి వెంకటేశ్వరరావు అని అన్నారు.అనంతరం ఎంపిడిఓ దంపతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టీడీపి నాయకులు మాజీ ఎంపిపి శీలం వేంకటేశ్వరరావు, జయ్యవరపు శ్రీరామ్మూర్తిలతో పాటు పంచాయితీ కార్యదర్శులు,ఉద్యోగులు, అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పట్టణ బిజెపి అధ్యక్షుడిగా అయ్యప్ప ఎన్నిక ఏకగ్రీవం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పైల అయ్యప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక బిజెపి కార్యాలయంలో జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు ఆధ్వర్యంలో పట్టణ బిజెపి అధ్యక్షుని నియామక ఎన్నికలు శనివారం నిర్వహించారు.

అధ్యక్ష ఎన్నికల లో భాగంగా ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ముగ్గురు అభ్యర్థులలో పైల అయ్యప్ప , చింతల పాండవులు , రౌతు వెంకన్న బాబు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ చిట్టచివర్లో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో పైల అయ్యప్ప ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ మేరకు ఏలేశ్వరం టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహరించిన ఉమ్మిడి వెంకట్రావు అయ్యప్పను పట్టణ బిజెపి అధ్యక్షుడిగా ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కామినేని జయ శ్రీ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మట్టా మంగరాజు, ఏలేశ్వరం టౌన్ ఎలక్షన్ అబ్జార్వర్ సింగిలిదేవి సత్తిరాజులు ఎన్నికైన ధ్రువీకరణ పత్రం ఇచ్చి ఏలేశ్వరం టౌన్ అధ్యక్షునిగా పైల అయ్యప్పను నియమించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్, గిడిజాల రాజా, బాబి, దొర, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ ప్రోగ్రాం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు ఇండస్ట్రియల్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు.ఒకేషనల్ ఆటోమోటివ్ ట్రేడ్ విభాగం లో ఒకేషనల్ ట్రైనర్ బి.మహేష్ ఆధ్వర్యంలో ఒకేషనల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక హోండా షోరూంలో ఇండస్ట్రియల్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహింపబడుతున్న ఒకేషనల్ ఇండస్ట్రియల్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో మెలకువలు నేర్చుకునేందుకు ఎంతగానోఉపయోగపడుతుందన్నారు.ఈకార్యక్రమంలో ఎం.చిన్నబాబు,ముప్పల లోవ ప్రసాద్,దలె వెంకట రమణ,డి. శివాజీ , విద్యార్థులు పాల్గొన్నారు.




## తులాభారం మొక్కు తీర్చుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి...





**అనపర్తి, పెన్ పవర్, డిసెంబర్ 28.** ఎన్నికలకు ముందు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ విషయమై ఏర్పడిన సందిగ్ధత కారణంగా అభిమానులు మొక్కుకున్న మొక్కులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి స్వయానా సోదరి అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామానికి చెందిన తేతలి విజయలక్ష్మి తన తమ్ముడికి టికెట్టు రావాలని, ఘనమైన విజయం సాధించాలని తాను కోరుకున్నట్లు జరిగితే శిరిడి సాయి సన్నిధిలో పాలకోవాతో తులాభారం వేసి మొక్కు తీర్చుకుంటానని మొక్కుకున్నారు. ఆయనకున్న పనులు ఒత్తిడి కారణంగా ఎట్టకేలకు రామకృష్ణారెడ్డి శనివారం తులాభారం మొక్కును చెల్లించుకున్నారు. ఎన్నికల సమయంలో అనపర్తి ఎమ్మెల్యే టికెట్ రామకృష్ణారెడ్డికి దక్కాలని ఘన విజయం సాధించాలని మొక్కుకున్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు ముందుగా బాబా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలకోవాతో విజయలక్ష్మి కుటుంబ సభ్యులు రామకృష్ణారెడ్డి అభిమానులు తులాభారం వేసి మొక్కుబడిని చెల్లించుకున్నారు. తన గెలుపు కొరకు తపన పడి కుటుంబ క్షేమాన్ని, సంక్షేమాన్ని కోరుకునే కుటుంబ సభ్యులకు, బంధువులకు, మా కుటుంబ అభిమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు.కార్యక్రమంలో ఎన్డీఏ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షులుగా కర్రి బుల్లిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక..



**అనపర్తి,పెన్ పవర్, డిసెంబర్ 28:**అనపర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్ష, ప్రతినిధి ఎన్నికలను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారి నర్సిపల్లిహారిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా రాష్ట్ర పార్టీఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి హారిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రక్రియలో అనపర్తి మండలం పీరా రామచంద్రపురం గ్రామానికి చెందిన కర్రి బుల్లిరెడ్డి ని మండల బిజెపి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనపర్తి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించగా హాజరైన పార్టీ ప్రతినిధులందరూ ఏకకంఠంతో బులిరెడ్డిని ప్రతిపాదించగా ఎన్నిక ఏకగ్రీవం అయింది.

అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన కర్రి బుల్లిరెడ్డి ని ఎన్నికల అధికారిగా విచ్చేసిన హారిక, పార్టీ కార్యకర్తలు సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. బుల్లి రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నన్ను నమ్మి అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నుంచి ప్రతి కార్యకర్తకు తలవొంపులు తేకుండా పనిచేస్తానని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలు అపహరణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వీఆర్వో



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:28 :**సీతానగరం మండలంలో వంగలపూడి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన వంగలపూడి ఇసుక రేవులో అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలను అపహరణ చేయడంతో వాటిని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి 12:30 గంటల సమయంలో నిఘా నేత్రాలను చోరీకి గురి కావడంతో , విషయం తెలిసిన గ్రామ విఆర్వో సంఘటన స్థలానికి చేరుకుని అపహరణకు గురైన నిఘానేత్రాలను పరిశీలించి వీఆర్వో బాబురావు, పోలీస్ స్టేషన్ల్ లో ఫిర్యాదు చేసామని తెలిపారు,

# జనవరి 2 నుంచి 7వరకు జగ్గంపేటలో క్రీడా పోటీలు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 28:** జనవరి 2వతేదీ నుంచి 7వతేదీ వరకు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో యువత జూదాలు, అశ్లీల నృత్యాలు, మత్తు పదార్థాలు వంటి అసాంఘిక కార్యకలాపాల వైపుకు పోకుండా చూడాలనే ఉద్దేశ్యంతో జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల పరిధిలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు పర్యవేక్షణలో జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు, గండేపల్లి ఎస్ఐ శివనాగబాబు, కిర్లంపూడి ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని సీఐ తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, త్రో పోటీలు నిర్వహిస్తామన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ వంటి ఆటలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మూడు మండలాలకు సంబంధించిన వారు మాత్రమే క్రీడల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్లలో సంప్రదించాలన్నారు.

## కరప పీహెచ్సీ డాక్టర్ శ్రీనివాసనాయక్ బదిలీ

**కరప, పెన్ పవర్, డిసెంబర్ 28:** స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ గా పనిచేస్తున్న ఆర్.శ్రీనివాసనాయక్ బదిలీ అయ్యారు. కరప పీహెచ్సీలో ఎంఎలెచ్పీ(మెడికల్ హెల్త్ ప్రొవైడర్)గా పనిచేస్తున్న ఉద్యోగిని తనను వేధింపులకు గురిచేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు ఫిర్యాదుచేశారు. మంత్రి ఆదేశాలతో కలెక్టర్ షన్మోహన్ ఇద్దరిని(డీఐఓ, డీపీఎంఓలను) విచారణాధికారులుగా నియమించి, చర్యలు చేపట్టారు. తమవిచారణలో ఉద్యోగినిపై వేధింపులకు పాల్పడినట్టు ప్రాథమికంగా గుర్తించి, విచారణాధికారులు నివేదికను కలెక్టర్ కు అందజేశారు. కలెక్టర్ ఆదేశాలమేరకు జిల్లావైద్యాధికారి నరసింహనాయక్ కరప డాక్టర్ శ్రీనివాసనాయకన్ ను వేళంగి పీహెచ్సీకి బదిలీ చేసినట్టు ఆశాఖాధికారులు తెలిపారు. ఈ మేరకు వేళంగి పీహెచ్సీలో శుక్రవారం సాయంత్రం డాక్టర్ శ్రీనివాస్ నాయక్ జాయినింగ్ రిపోర్టు ఇచ్చి, శనివారం నుంచి విధులకు హాజరయ్యారు.

## కరప పీహెచ్సీ డాక్టర్ శ్రీనివాసనాయక్ బదిలీ



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 28:** స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ గా పనిచేస్తున్న ఆర్.శ్రీనివాసనాయక్ బదిలీ అయ్యారు. కరప పీహెచ్సీలో ఎంఎలెచ్పీ(మెడికల్ హెల్త్ ప్రొవైడర్)గా పనిచేస్తున్న ఉద్యోగిని తనను వేధింపులకు గురిచేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు ఫిర్యాదుచేశారు. మంత్రి ఆదేశాలతో కలెక్టర్ షన్మోహన్ ఇద్దరిని(డీఐఓ, డీపీఎంఓలను) విచారణాధికారులుగా నియమించి, చర్యలు చేపట్టారు. తమవిచారణలో ఉద్యోగినిపై వేధింపులకు పాల్పడినట్టు ప్రాథమికంగా గుర్తించి, విచారణాధికారులు నివేదికను కలెక్టర్ కు అందజేశారు. కలెక్టర్ ఆదేశాలమేరకు జిల్లావైద్యాధికారి నరసింహనాయక్ కరప డాక్టర్ శ్రీనివాసనాయకన్ ను వేళంగి పీహెచ్సీకి బదిలీ చేసినట్టు ఆశాఖాధికారులు తెలిపారు. ఈ మేరకు వేళంగి పీహెచ్సీలో శుక్రవారం సాయంత్రం డాక్టర్ శ్రీనివాస్ నాయక్ జాయినింగ్ రిపోర్టు ఇచ్చి, శనివారం నుంచి విధులకు హాజరయ్యారు.

# 30న పీసా గ్రామ సభలు

ఎంపీడీవో రామకృష్ణ



**గంగవరం ,పెన్ పవర్, డిసెంబర్ 28:**వివిధ కారణాల వల్ల మండలంలో వాయిదా పడిన పీసా గ్రామ సభలు ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి జి రామకృష్ణ తెలిపారు. మండలంలోని పిడతమామిడి ,పంద్రప్రోలు, ఎండపల్లి, గంగవరం, బయనపల్లి, మొల్లేరు గ్రామాల్లో ఇటీవల జరిగిన పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నికలు వాయిదా పడడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీన తిరిగి గ్రామ సభ నిర్వహించి ఉపాధ్యక్షులు ,కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ గ్రామ సభలకు గ్రామస్తులను అధిక సంఖ్యలో తరలించే విధంగా సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో టామ్ టామ్ వేయించడం, ప్రజలను చైతన్యపరిచి అవసరమైతే వాహనాలు పెట్టి సమావేశాలు నిర్వహించే ప్రదేశానికి ప్రజలను తీసుకొచ్చేందుకు తీసుకోవడం జరుగుతుందన్నారు .ఈ నెల 30న జరిగే పీసా గ్రామ సభలకు గ్రామాల్లో గల వాటర్ లందరూ తప్పనిసరిగా హాజరై ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఎన్నుకోవాలని తద్వారా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# అప్పుడు పెంచి ఇప్పుడు ధర్నాలా?

- నియోజకవర్గ ప్రతిపక్ష నాయకుల పై రాయుడు మండిపాటు..
- వైసిపి హయాంలో భారీగా పెంచిన విద్యుత్తు ధరలపై వాళ్లే ధర్నాలు చేయడం సిగ్గుచేటు.



**దేవీపట్నంపెన్ పవర్,డిసెంబర్28:** సీఎం జగన్ తన ప్రభుత్వ హయాంలో భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీల పైనే తన కార్యకర్తలు నాయకులతో ధర్నా చేయించాలని చూడటం, రంపచోడవరం విద్యుత్ శాఖ డి ఈ కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ధర్నాలు చేయడం చాలా హేళనమైన చర్య అని దేవీపట్నం జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వంలో 17 వేల కోట్లు ప్రజల నుంచి వసూలు చేయాలని ప్రతిపాదించి ఇప్పుడు వాటి పైనే ధర్నా చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపునివ్వడం తుగ్లక్ చర్య కాదా అని ప్రశ్నించారు. 2019లో వైకాపా అదిష్టానం చేపట్టే వాటికి రాష్ట్రంలో మిగిలు విద్యుత్ ఉంది అధికారంలోకి వచ్చిన వెంటనే తెదేపా ప్రభుత్వం వివిధ సంస్థలతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను జగన్ సర్కార్ రద్దు చేసింది జగన్ నిర్వాకంతో సుమారు పదివేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రాష్ట్రం కోల్పోయిందని విమర్శించారు.

**అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేయలేరా**

ఏపీ జెన్కో థర్మల్ ప్లాంట్ జగన్ హయాంలో నిర్వీర్య మాయ్యాయని రాయుడు పేర్కొన్నారు. డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా పేరుతో విజయసాయిరెడ్డి అండ్ కో నుంచి అధిక ధరకు విద్యుత్తు కొనుగోలు చేసి రాష్ట్ర విద్యుత్ రంగంపై ఆర్థిక భారాన్ని మోపారు జగన్ అవినీతి కక్ష సాధింపు చర్యల కారణంగానే ప్రభుత్వం ఇందన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారం పడుతుంది రాయుడు అన్నారు.

**18568 కోట్లు అప్పు మీరు చేసింది కాదా?**

2022-23 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఎన్.సి.సి.ఏ మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతించాలని ఏపీఈఆర్సిని జగన్ కోరారని వంటిబాబు తెలిపారు 2021-22 ఎఫ్ పి వి సి ఎ 38 వందల రూ 3082.99 కోట్ల ను గత ప్రభుత్వమే వసూలు వేసిందన్నారు. ఆ తర్వాత రెండేళ్ల ప్రతిపాదన ను ఏపీ ఈ ఆర్ సమర్పించిన ఎన్నికల దృష్టా నిలిచివేసింది. 2022-23 రూ. 6073 కోట్లు, 2023-24 రూ.942 కోట్లు జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించినవే అని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి గొట్ల చంటిబాబు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం లో ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేసి విఫలం అయినట్లు గా భావిస్తామని, గత ప్రభుత్వంలో పదుల సంఖ్యలో కరెంటు చార్జీలు పెంచి, ఈరోజు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న కరెంట్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేయడం ఎంతవరకు సమంజనం అని, ప్రభుత్వంలో ఆర్టీసీ చార్జీలు నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరలు, కరెంటు చార్జీలు నచ్చినట్టుగా పెంచుకొని ప్రజల వద్ద నుండి బిల్లుల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేసింది మీరు కాదా అని సూటిగా ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరుతో కోట్ల రూపాయలు మీ కార్యకర్తలు దోచుకున్నారని, సంక్షేమ పథకాలు మధ్యలోనే ఆపేసి పూర్తిగా బిల్లులు చేయించుకున్న ధాకలాలు అనేకం ఉన్నాయని రాయుడు ఎద్దేవ చేశారు. నిర్వాసిత మండలాలలో సుమారు 15 వేల కుటుంబాలను రోడ్డు పాలు చేసింది మీరు కాదా అని రాయుడు ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి నిర్వాసితులను నట్టేట ముంచింది మీరే అని, ఇచ్చిన హామీలపై ఒకసారి పునరాలోచన చేసుకోవాలని రాయుడు అన్నారు. ఇకనైనా నియోజకవర్గ అభివృద్ధి పై వీలైతే సలహాలు సూచనలు ఇవ్వాలనీ, నిరాధారణమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మికి పత్రిక ముఖంగా మండల అధ్యక్షుడు రాయుడు తెలియజేశారు.

# ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసిన రెవెన్యూ సిబ్బంది





**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 28 :** ఉచిత ఇసుక ట్రాక్టరు ను రెవెన్యూ సిబ్బంది అక్రమంగా సీజ్ చేశారని వై రామవరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ పల్లాల వెంకటరమణారెడ్డి పత్రికా ప్రకటనలో ఆరోపించారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం యార్లగడ్డ పంచాయతీ చీడి పాకలు గ్రామంలో పివిటీజీలకు మంజూరైన ఇండ్లు కట్టుకొనుటకు ఇసుకను సంబంధిత లబ్ధిదారులు తెప్పించుకుంటూ ఉంటే పర్మిషన్ లేదని రెవెన్యూ సిబ్బంది ట్రాక్టర్ ను సీజ్ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను రెవెన్యూ అధికారులు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ఇక్కడ అధికారులు వైఎస్ఆర్సిపి కనుసన్నలలో ఉంటున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే మాటలను కూడా రెవెన్యూ సిబ్బంది ఖాతర్ చేయట్లేదని అన్నారు. గతంలో ఏడు ట్రాక్టర్లను చీజ్ చేశారని, ఫైన్ వేసి వదిలిపెట్టారన్నారు. యార్లగడ్డ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, కార్యదర్శి, లబ్ధిదారుల ఇండ్లు మంజూరైన కాఫీతో ఇసుక కోసం 10 రోజుల క్రితం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. నేటికీ పర్మిషన్ టోకెన్లు ఇవ్వలేదని ఆరోపించారు. వర్షం పోయిందని శనివారం ఇసుక ట్రాక్టర్ తో కొండల పైన ఉన్న చీడిపాకలు వెళ్తుంటే రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి పివి టీజీలకు జన్ మన్ పథకంలో మంజూరైన ఇండ్లను ప్రభుత్వం ద్వారా నిర్మించి ఇవ్వాలని రమణారెడ్డి డిమాండ్ చేశారు.

# రోడ్లు ధ్వంసం కావడానికి గత ప్రభుత్వ నిర్వాహకమే.





**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు ధ్వంసం కావడానికి గత వైసిపి ప్రభుత్వం నిర్వాహకమేనని ప్రతిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ అన్నారు. ఏలేశ్వరం మండలంలో రమణయ్యపేట, జె.అన్నవరం సుమారు 11 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నామరూపాలు లేకుండా పెద్దపెద్ద గోతులతో ప్రయాణికులు పయనించలేని దుస్థితిలో ఉంది. దీనిని పరిశీలించేందుకు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లా తో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శనివారం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరం 2025లో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. ముఖ్యంగా రమణయ్యపేట , జె అన్నవరం రహదారి ధ్వంసం కావడంతో ఏజెన్సీ ముఖద్వారమైన ఏలేశ్వరం పట్టణానికి రావడానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా అనేక గిరిజన మండలాలకు చెందిన ప్రజలు ఏలేశ్వరం మీదుగా పలు పట్టణాలకి వెళ్లేందుకు గిరిజనులకు ముఖ్యమైన రహదారి. దీనిని అత్యవసరంగా నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు రహదారి పునర్నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నామన్నారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు ఈ స్థాయిలో ధ్వంసం అయ్యాయని సత్యప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎస్ జి వి ఎస్ సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు, నూకతాటి ఈశ్వరుడు, పెంటకోట శ్రీధర్, పలివెల శ్రీనివాస్, యాళ్ళ జగదీష్, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు.

# చవిటి దిబ్బలలో ఎంక్రోచ్మెంట్ల పై సర్వే





**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 28:** సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న చవిటి దిబ్బల గ్రామంలో శనివారం ఎంకరోచ్మెంట్ లపై సర్వే నిర్వహించడం జరిగిందని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శాంతా కుమారి తెలిపారు.

మండల కేంద్రమైన వై.రామవరం లో అధికారుల ఆదేశాల మేరకు ఎంకరోచ్మెంట్ లపై సర్వే నిర్వహించి, రిపోర్టులను అధికారులకు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. చవిటి దిబ్బల గ్రామంలో ఆర్ అండ్ బి, గ్రామకంఠం, పంచాయితీ రోడ్లు సంబంధించిన స్థలాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణలపై సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్క చవిటి దిబ్బల గ్రామంలో 50 మంది ఆక్రమణదారులు ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, సర్వేయర్,వీఆర్ఏలు పాల్గొన్నారు.

# విలేకరి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు.





**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 28:**ప్రజాశక్తి నియోజకవర్గ విలేకరి సిహెచ్ దేవానంద్ తల్లి చొప్పెల్ల సీతమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు. విలేకర్ కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్,హైకోర్టు న్యాయవాది కర్రీ గనీ రెడ్డి,బార్ అసోసియేషన్ నాయకులు చిన్నం వీర రెడ్డి,ఎంపీపీ అమ్మకి ఎంపీపీ అంబటి భవాని,కే గంగవరం ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు,మాజీ ఎంపీపీ,రాజశేఖర్,సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి,విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు రవికుమార్,బీసీ సంఘం నాయకులు వాసంశెట్టి శ్యామ్,పత్రికా సంఘం నాయకులు విత్తనాల శ్రీనివాస,బోడపాటి ప్రసాద్,నరాల రాధాకృష్ణ,నరాల త్రిమూర్తులు,గొడవర్తి రాయుడు,కేసన గంగరాజు,పలు గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచులు విలేకరుల పరామర్శించినారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహణ

ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 28 :**మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, మరియు అమ్మకాలకు సంబంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్ మార్కెట్ను కాకినాడ నగరంలో శనివారం ఉదయం ప్రారంభించారు. కాకినాడ నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవ కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను టీపీఆర్వో కె.శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మెప్మా సీఓలు, సెల్లర్ పాయింట్ డీఆర్పీ అమృత కల్యాణి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ప్రదర్శించారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

# జగన్ వైపల్యాలే శాపం.
# విద్యుత్ ఛార్జీలు తొమ్మిది సార్లు పెంచారు.

**మండపేట.పెన్ పవర్.డిసెంబర్ 28:**
అభివృద్ధి లేకుండా చేశారు.
ఇప్పుడు ఆందోళన పేరిట డ్రామాలు.
దోపిడీ కి ఆద్యుడు తోట.
పార్టీ ఫిరాయింపుల దిట్టా.
ఎమ్మెల్సీ తోట పై ఎమ్మెల్యే వేగుళ్ల తీవ్ర విమర్శలు.

జగన్ వైపల్యాలే రాష్ట్ర ప్రజలకు శాపం గా పరిగణించయని మండపేట ఎమ్మెల్యే రాష్ట్ర అంచనాల కమిటీ వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. టిడిపి కార్యలయం లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ
విద్యుత్ ఛార్జీలు తొమ్మిది సార్లు పెంచిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం లను నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు.రాష్ట్ర
అభివృద్ధి లేకుండా చేశారన్నారు. మూడు రాజధానులు అని చెప్పి మూడు రూపాయలు కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు.జగన్ హయం లో విద్యుత్ చార్జీలు పెంచి తమ వైఫల్యాల పై తామే నిరసన లు తెలపడం హాస్యాస్పదం గా వుందని పేర్కొన్నారు.
ఇప్పుడు ఆందోళన పేరిట డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు.నియోజకవర్గం లో ఇసక, గ్రావెల్, మద్యం
దోపిడీ కి ఆద్యుడు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అని ఆరోపించారు. తోట
పార్టీ ఫిరాయింపుల దిట్టాన్నారు. ఎన్నికల అనంతరం టిడిపి, జనసేనా లో చేరేందుకు తోట త్రిమూర్తులు ప్రయత్నించారని ఆయా పార్టీలు చేర్చుకోమని చెప్పారని పేర్కొన్నారు.ఇపుడు బిజెపి లో చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో తాను ఐదేళ్ల పాటు వైసిపి లోనే ఉంటానని ప్రకటించాలని తోట కు



సవాల్ చేశానని గుర్తు చేశారు. ఏ పార్టీ లో స్థిరం గా వుండలేరని విమర్శించారు. అది ఆయనకు ఆయన వున్న పార్టీ పై విశ్వసమని ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులు సిగ్గు అనేది వదిలేశారని విమర్శించారు.
2014 –19 లో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. 2019 లో ఎన్నికల్లో చంద్రబాబు విద్యుత్ చార్జీలు పెంచనని, అవసరమైతే తగ్గిస్తామని చెప్పారన్నారు. ఒకసారి చూడాలి అని ప్రజలు జగన్ కు అపుడు అధికారం ఇచ్చారన్నారు. దీంతో రాష్ట్రం ఐదేళ్ళు అధోగతి పాలు అయిందన్నారు. 151 సీట్లు ఇచ్చిన పార్టీ కి 11 సీట్లు కు పరిమితం చేశారన్నారు.2019 నుండి 2024 వరకు జగన్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ పై రు1.29 కోట్లు భారం మోపారాన్నారు. అస్తవ్యస్త విధానాల, కమిషన్ ల కక్కుర్తి తో ఛార్జీలు పెంచినట్లు వివరించారు. ఇదంతా జగన్ వైఫల్యమే అన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రం లో రోడ్ లు దారుణం గా మారాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రోడ్ మరమ్మత్తులకు రు 800 కోట్లు మంజూరు చేసిందన్నారు. మండపేట నియోజక వర్గం లో రు 4.50 కోట్లు తో మరమ్మతులు చేపట్టినట్లు వెల్లడించారు. అయిదేళ్ళ రోడ్ లు గాలికి వదిలేశారని దుయ్యబాట్టరు. బెల్ట్ షాపులు, లిక్కర్ లో వాటాలు, ఇసుక అన్ని చెయ్యించింది తోట త్రిమూర్తులు కదా అంటూ ప్రశ్నించారు. ఆయన్ని అద్దం లో చూసుకొని తనపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తోట త్రిమూర్తులు దోపిడీ రౌడీయిజం భరించలేక తన్ని తరిమేసారని విమర్శించారు.తన ఉనికి కాపాడుకోవడం కోసం జగన్ వైపల్య పై ఆందోళనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీ లన్ని నెరవేరుస్తామని తెలిపారు. రాష్ట్ర ఖజానా ను అప్పుల అనకొండ గా గత ప్రభుత్వం మార్చిందని అయిన్నప్పటి ఇచ్చిన హామీలు ఖచ్చితం గా తమ ప్రభుత్వం నెరవేరుస్తు తుందని కొద్దిగా ఆలస్యం అవుతుంది తప్ప అన్ని హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## రెవెన్యూ వసూలుపై నిర్లక్ష్యం వద్దు- కమిషనర్ భావన




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 28 :**నగరపాలక సంస్థకు వివిధ రూపాల్లో చెల్లించాల్సిన పన్ను బకాయిదారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.నగర అభివృద్ధికి దోహదపడే పన్నుల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దని సూచించారు. పన్నుల వసూళ్లపై శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమీక్ష నిర్వహించారు.ఎంత మేరకు పన్నులు వసూలు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు.ఆస్తి, నీటి పన్ను బకాయిలు,మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అద్దె దుకాణాల నుంచి రావాల్సిన బకాయిలపై దృష్టి సారించాలని, బకాయిదారులకు నోటీసులు ఇవ్వడమే కాదని, మొండిబకాయిదారులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇంటి పన్నుకు సంబంధించి 11వేల రెసిడెన్షియల్ హౌసెస్, ఆరు వేల నాన్ రెసిడెన్షియల్ హౌసెస్‌కు సంబంధించిన ఇంటి పన్నుల వసూలుపై దృష్టిసారించాలన్నారు. నీటి పన్ను చెల్లించని వారి ఇంటి కుళాయిలు కట్ చేయాలని తెలిపారు. అలాగే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల్లో అద్దె చెల్లించని వారి షాపులను సీజ్ చేయాలని, అలాగే రికవరీకి సంబంధించి కేసులు ఫైల్ చేయాలని పేర్కొన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు,వార్డు అడ్మిన్ కార్యదర్శులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు.ప్రతి వారం ఈ విషయంపై సమీక్షిస్తానని పురోగతి కనిపించాలని కమిషనర్ భావన తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, రెవెన్యూ అధికారి శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివీడు ఎంపీడీవోపై దాడి హేయమైన చర్య



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** ఉమ్మడి కడప జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిరసన చేపట్టారు. కాకినాడ జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ పిలుపు మేరకు పెద్దాపురం ఎంపీడీవో డి. శ్రీలలిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎంపీడీవో జవహర్ బాబుపై కొంతమంది వ్యక్తులు విచక్షణారహితంగా దాడికి పాల్పడడం అత్యంత హేయమైన చర్యని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న జవహర్ బాబు ను పరామర్శించి, ఉద్యోగుల ఆత్మ స్థైర్యాన్ని బలోపేతం చేసిన రాష్ట్ర పంచాయితీరాజ్, అటవీ శాఖా మంత్రి కె. పవన్ కళ్యాణ్ కు జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కట్టుంగ గ్రామంలో రెవెన్యూ సదస్సు

- 18 అర్జీలు నిర్ణీత గడువులో పరిష్కరించాలి : తాహాశిల్దార్ టి ఆర్. రాజేశ్వరరావు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 28:** మండలంలోని కట్టుంగ గ్రామంలో శని వారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో తాహాశిల్దార్ టి. ఆర్.రాజేశ్వరరావు, మాట్లాడుతూ గ్రామ సభలో రెవెన్యూపరమైన సమస్యలు భూపరమైన సమస్యలు ఇతర సమస్యలపై 18 అర్జీలు వచ్చాయని నిర్ణీత సమయంలో జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల దేవాదాయశాఖ అధికారి డి.నరేంద్ర కుమార్ రెవిన్యూ సిబ్బంది సర్వేయర్లు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 28:** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబును శనివారం స్థానిక మెయిన్ రోడ్ లోగల న్యూ బాలాజీ జ్యువెలర్స్ షాపు వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సోషల్ మీడియా చైర్మెన్, ర్యాలీ ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు మానేపల్లి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం జాయింట్ సెక్రెటరీ మానేపల్లి వీర్రాజు గుప్తా, మానేపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళాణోత్సవం





**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 28:**ఆలమూరు పురాణపందు వారి వీధిలో శనివారం వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం శనివారం పర్వదిన సందర్భంగా ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, బలుసు రాజబాబు, ధ్రువకాంత్ దంపతులచే నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం శాస్త్రోత్తముగా జరిపించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం గోపవరం గ్రామ శ్రీరామ భజన మండలి నిర్వాహకురాలు కోడూరు రాధా ఆధ్వర్యంలో అర్చకస్వామి పరస రవికుమార్ తో పాటు పలువురు పండితులు వేదమంత్రాలు నడుమ కళ్యాణోత్సవం నిర్వహించారు. భజనలు గానామృతం తో కళ్యాణోత్సవం జరిగిన తీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప కులాలు జాబితా ప్రదర్శన. ఈ నెల 31 లోగా అభ్యంతరాలు.

**మండపేట.పెన్ పవర్. డిసెంబర్ 28:** వార్డు గ్రామ సచివాలయంలో మాల, మాదిగ, రెల్లి ఉపకులాల జాబితాలను ప్రదర్శించమని కమిషన్ సూచించినట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు దూలి జయరాజు మాదిగ పేర్కొన్నారు. జాబితా లో పొరపాట్లు ముద్రించి ఉంటె ఈ నెల 31 తేదీ లోపల అభ్యంతరాలు తెలియపరచాలని కోరారు. ఏకసభ్య కమీషన్ జిల్లాల పర్యటన చేసిందన్నారు. గ్రామ ,మండల, నియోజకవర్గ,జిల్లాల, రాష్ట్రం నాయకత్వం జాతిని అప్రమత్తం చేసి ఖచ్చితమైన లెక్కలను ప్రభుత్వానికి అందిస్తే 30 సంవత్సరాల జాతి పడిన కష్టాన్ని కి ఫలితం దక్కుతుందని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే వర్గీకరణ ఫలాలను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకులేమని పేర్కొన్నారు. జాబితాను పరిశీలించి పొరపాట్లు లేకుండా కచ్చితమైన గణాంకాలు ప్రభుత్వానికి అందించాలని కోరారు.



# మునీశ్వరమ్మ మృతి బాధాకరం





**చల్లా కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ జగ్గిరెడ్డి.**

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 28:**గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం హయాంలో ఆలమూరు ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పనిచేసి పేద ప్రజలకు విశేష సేవలు అందించిన చల్లా మునీశ్వరమ్మ (80) మృతి బాధాకరమని, వ్యక్తిగతంగా తమకు తీరని లోటని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆలమూరు లోని పసుపులేటి వారి వీధిలో నున్న ఆమె నివాసానికి శనివారం స్థానిక వైఎస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి ఆయన విచ్చేసారు. మృతురాలు మునీశ్వరమ్మ కుమారులైన వ్యాపార వేత్త, డాక్టర్ చల్లా ప్రభాకరరావు, చల్లా నానాజీ, చల్లా భూషణంను పరామర్శించారు. తల్లి మునీశ్వరమ్మ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి సంతాపాన్ని తెలియజేసారు. అనంతరం మునీశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అభివృద్ధికి ఆమె అందించిన విరాళాలు, అప్పటి ప్రభుత్వ సహకారంతో చేపట్టిన సేవా, సామాజిక కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గుర్తు చేసుకున్నారు. వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటీ సీతామహాలక్ష్మి, యనమదల నాగేశ్వరరావు,మాజీ జడ్పీటీసీ బొక్కా వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి, నాయుడు ప్రసాద్, కోలా నాని, జవ్వాది రవి, ఎలుగుబంటి బూరయ్య తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వం గీత కులాలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం డిమాండ్



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 28:** రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం గీత కులాలకు,గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు, మద్యం దుకాణాలు కేటాయించి మూడు నెలలైనా ఇంతవరకు గీత కులాలకు చెందిన 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపులపై పాలసీ రూపొందించకపోవడం పట్ల ఆ సంఘ నేతలు అసహనం వ్యక్తం చేశారు. శనివారం కాకినాడలోని రామారావు పేటలో ఉన్న కేంద్ర శెట్టిబలిజ కమ్యూనిటీ హాలులో శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా మద్యం దుకాణాలను గీత కులాల వారికి 10 శాతం కేటాయించాలని కోరుతూ ఒక కరపత్రాన్ని విడుదల చేశారు.
ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి కర్రి గోపాలకృష్ణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీగా 10 శాతం మద్యం దుకాణాలను గీత కులాలకు కేటాయిస్తామంటూ వాగ్దానం చేసిందన్నారు. ప్రభుత్వం దీనిపై ఇంతవరకూ ఎటువంటి పాలసీను ప్రకటించక పోవడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి,ఆ శాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు.వచ్చే సంక్రాంతిలోపు 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి తమకు న్యాయం చేయాలని 10 శాతం దుకాణాల కేటాయించి గీత కులాలు గీత కార్మికుల మన్ననలను కూటమి ప్రభుత్వం పొందాలని నాగేశ్వరరావు, గోపాలకృష్ణలు సూచించారు.
ఈ సమావేశంలో శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం నాయకులు రాయుడు సుధాకర్, దొడ్డి వీరేంద్ర, రాయుడు దుర్గ, కాలా సత్తిబాబు, రాయుడు సత్యనారాయణ, శాంతి, కొండా వినాయక్, చింతాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రచయితల ప్రపంచ మహాసభలో ఆలమూరు యువ రచయిత.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 28:**కృష్ణాజిల్లా విజయవాడలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో ఆలమూరు యువ రచయిత గొడవర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మహాసభలకు అతిథిగా విచ్చేసిన తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి పార్లమెంటు సభ్యులు, పార్లమెంటులో తెలుగులో ప్రమాణ స్వీకారం చేసిన తమిళనాడు ఎంపీ తమిళనాడులో తెలుగు భాష రక్షణ కోసం పాటుపడుతున్న భాషాయోధుడు, హోసూరు ఎమ్మెల్యేగా తమిళ అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి జయలలితతో తెలుగులో మాట్లాడించిన కె గోపీనాథ్ ను కలసి తాను రచించిన “ఆలమూరోళ్ళ కథలు” పుస్తకాన్ని అందజేశారు.సభకు విచ్చేసిన పలువురు ప్రముఖ రచయితలకు ఆలమూరోళ్ళ కథలు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పుస్తక సంకలనకర్త గొడవర్తి శ్రీనివాసును పలువురు అభినందించారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 28:**వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, స్థానిక ఎస్సై అశోక్ అన్నారు. ఆలమూరు మండలంలోని జొన్నాడ సెంటర్లో శనివారం సాయంత్రం వారు వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.

## మండల అభివృద్ధికి సహకరించాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 28:** మండల అభివృద్ధికి అధికారులు నాయకులు ప్రజలు సహకరించాలని ఎంపీపీ కోర్స పోచమ్మ కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె వెంకటలక్ష్మి, ఎంఈఓ కె వెంకటేశ్వరరావు, పి ఆర్ ఏ ఈ రామానుజన్, వెలుగు ఎపిఎం ఎన్ ఝాన్సీ, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ యువతకు ఉపాధి కల్పించేందుకు ఉచిత శిక్షణ

**టీడీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్**



**మండపేట. పెన్ పవర్. డిసెంబర్ 28:**ముస్లిం మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ తెలిపారు. శిక్షణ పొందేందుకు ముస్లిం యువత దరఖాస్తులు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలను అందించడానికి అవసరమైన సహాయాన్ని కూడా అందిస్తుందన్నారు. తద్వారా పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నైపుణ్యం కలిగిన యువతను అవసరమైన పరిశ్రమల యజమానులతో అనుసంధానిస్తారన్నారు. పరిశ్రమల అవసరాలకు సరిపోలని నైపుణ్యాలు ఉన్నవారికి, నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను ఉచితంగా సీడప్ అందించి స్కిల్ గ్యాప్‌ని భర్తీ చేస్తుందని తెలిపారు. ఉచిత శిక్షణలో రవాణా, కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఉద్యోగ శిక్షణ ఇస్తారన్నారు. ఎన్ ఎస్ డీ సీ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు. అలాగే ఉద్యోగ నియామకాలు జరుపుతారని తెలిపారు. పోస్ట్ జాబ్ ప్లేస్ మెంట్ కు మద్దతు కూడా ఉంటుందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న మైనార్టీల సంక్షేమ మైనారిటీల ఫైనాన్స్ కార్యాలయాల్లో మైనార్టీ యువత ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సల్మాన్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు తొమ్మిది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.88,440, అన్నదాన విరాళాల ద్వారా రూ. 60,464, కేశ ఖండన ద్వారా రూ. 3,880 తులాభారం ద్వారా రూ. 100, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 17,235, మొత్తం రూ. 1,70,119 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు రెండు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భర్తను కోల్పోయిన శ్రీవల్లికి మంత్రి సాయం



**కాజులూరు,పెన్ పవర్, డిసెంబర్ 28:** మండల పరిధిలోని శలపాక గ్రామానికి చెందిన బత్తుల శ్రీవల్లికి శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన పార్టీ కార్యాలయంలో సర్పంచ్ పోతుల గనిరాజు కు రూ.50 వేలు చెక్ ను అందజేశారు.దీపావళి పండుగ రోజున శలపాక గ్రామంలో జరిగిన దాడి ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి సుభాష్ మృతుల కుటుంబాలను పరామర్శించిన సందర్భంగా బత్తుల రమేష్ కుమారుడు పవన్ కుమార్ పేరున రూ.50,000 డిపాజిట్ చేస్తానని మంత్రి మాట ఇచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి శ్రీవల్లి పేరుమీద చెక్ రాసి ,ఆ చెక్ తనకు అందించాలని శలపాక సర్పంచ్ గనిరాజుకు మంత్రి అందజేశారు.ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబానికి భరోసాగా ఉంటుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.దీంతో మంత్రి ఆర్థిక సహాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకొన్నారు.మంత్రి చెక్ అందిస్తున్న సందర్భంలో మాజీ సర్పంచ్ పోతురాజు భీమారావు, అంగర కృష్ణ, సత్యంబాబు తదితరులు ఉన్నారు.

## విశేషమైన శని త్రయోదశి పర్వదినం మందపల్లి కి పోటేత్తిన భక్తులు

**ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర దేవదాయ ధర్మదాయ కమీషనర్ శ్రీరాము సత్యనారాయణ**





**కొత్తపేట, పెన్ పవర్ డిసెంబర్28:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లిలో వేంచేసియున్న శ్రీ శనీశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. అమావాస్యకి ముందుగా వచ్చిన శని త్రయోదశి కారణంగా దేశ నలుమూలల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు ,తైలాభిషేకాలు నిర్వహించారు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ శ్రీరాము సత్యనారాయణ ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ముందుగా వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం,తీర్థ ప్రసాదములను అందజేసియున్నారు. అనంతరం వారు 7 సంవత్సరములకు గాను ప్రతీ శనివారం పరోక్షంగా తైలాభిషేకముల జరిపే నిమిత్తం రూ. 1లక్షా45వేల6వందల రూపాయలు ఆలయానికి చెల్లించియున్నారు.అనంతరం వారు పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ మనకి ఆంధ్రప్రదేశ్ లోనే అతి ముఖ్యమైన క్షేత్రం మందపల్లి ,ముఖ్యంగా ఏలినాటి శని గలవారు ,అర్థాష్టమి శనివారు ఇతర సమస్యలతో బాధపడుతున్న వారు అందరూ ఈ మందపల్లి క్షేత్రానికి రావడం ,ముఖ్యంగా శని త్రయోదశి నాడు రావడం వారి యొక్క గ్రహ పరిస్థితిని బట్టి పూజలు చేసుకోవడం అనేది ఆనవాయితీగా జరుగుతున్నటువంటి ప్రక్రియ అని,మందపల్లి మన రాష్ట్రంలోనే శనీశ్వరుడు ప్రతిష్టించినటువంటి ఏకైక శైవక్షేత్రం, ఈ రకంగా చూసుకున్నట్లయితే దక్షిణ భారతదేశంలో మహారాష్ట్ర, భారతదేశంలో చూసుకున్నట్లయితే పావుగడ కర్ణాటకలలో ఉంది, అది కూడా ప్రాముఖ్యత గల శనీశ్వరాలయం ,అదే రకంగా మహారాష్ట్రలోని శని సింగనాపూర్ ఉంది ,అయితే వాటికి వీటికి ప్రత్యేకత ఏమిటంటే మందపల్లి లో మందీశ్వర స్వామివారిని స్వయంభుగా శనీశ్వరుడు ప్రతిష్టాపించినారని, అయితే ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం వారు అన్ని ముఖ్య దేవాలయాల్లో భక్తులు ఎవరైతే దేవుని అనుగ్రహానికి వస్తారో వారందరికీ సరైన వసతులు ఏర్పాటు చేయాలని, వారు వచ్చేటప్పుడు వారికి ఇచ్చే ప్రసాదాలు మంచి నాణ్యత గల ప్రసాదాలు ఇవ్వాలని, దాంతోపాటు ఇక్కడ ఉన్నటువంటి భక్తులకు సంబంధించి క్యూ లైన్ లో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేటట్టు చేయాలని, తర్వాత ఇక్కడ జరిగే పూజ ద్రవ్యాలు ,ఇతర వీటన్నిటిలో భక్తులు ఒక గుడికి వచ్చేటప్పుడు ఒక ప్రశాంతమైన వాతావరణంలోకి వచ్చాము, పూజ చేసుకుని వెళ్ళాము, మాకు అంతా మంచి జరిగింది అని అనుకోవాలని అన్నారు. అయితే ఇక్కడ ఉన్న పరిస్థితి చూసినట్లయితే ఇక్కడ క్యూలైన్సు కరెక్ట్ గా ఉండేటట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని. అభిషేకాల ప్రక్రియ అంటే సేవలు ,ముఖ్యంగా ఈ రోజుల్లో ఆన్లైన్ సేవలు, ఆఫ్లైన్ సేవలు చాలా చాలా ముఖ్యం, ఆన్లైన్ సేవలు కూడా అన్ని గుడులలో కూడా మనం పెడుతున్నాం, ఇప్పుడున్న పరిస్థితిని చూసుకున్నట్లయితే ఇక్కడ 250 రూపాయలు టిక్కెట్లు 700 రూపాయల టికెట్లు అభిషేకాలు జరుగుతున్నాయి.ఇక్కడ ఓపెన్ ప్లేస్ లో చాలామంది చేసుకుంటున్నారు, ఇక్కడ ఉన్నటువంటి స్పేస్ కాన్స్టంట్ దృష్ట్యా అంటే తక్కువ స్థలం ఉండటం వలన భక్తులకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి, దానికి తోడు అనువంశికంగా వస్తున్న దేవాలయ సమస్యలు ఉన్నాయి ,ఈ సమస్యలన్నీ అధిగమించి ఏరకంగా ఏ విధంగా ఈ క్షేత్రాన్ని భగవంతుడు ఆశీస్సులతో ముందుకి తీసుకుని వెళ్లాలి, ఎందుకంటే ఒకసారి మనకు తెలియకుండానే కొన్ని జరుగుతున్నాయి, సో ఈ ప్రక్రియ అంతా భగవంతుని చేతిలో ఉంది కాబట్టి ,తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రియల్ టైం గవర్నెన్స్ వీటన్నిటిని కూడాను కి పర్ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ పెట్టి ముందుకు తీసికెళ్లాలనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన, ఉద్దేశం. భక్తుల నుంచి కూడా నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకోవడం ,ఆ ఫీడ్బ్యాక్ తీసుకున్న తర్వాత దాన్ని తిరిగి తప్పులు ఏమైనా చెపుతున్నారా అని చూసుకుని వాటిని సవరించుకొని మరలా భక్తులకు సరైనటువంటి వసతులు ఏర్పాటు చేయాలని లక్ష్యం ,ఈ కి పర్ పర్ఫామెన్స్ ఇండికేటర్స్, రియల్ టైం గవర్నెన్స్ కి సంబంధించి ప్రతి గుడిలోని కూడా మనకున్న గుడిలో అన్నిటిలో కూడానూ సరిపోయినటువంటి సీసీ కెమెరాలు ఉండటం భక్తులకి, ముఖ్యంగా మహిళలు ,చిన్నపిల్లలకి ,దివ్యాంగుల విషయంలో ఇక్కడ మా సిబ్బంది కూడా దేవాలయ సిబ్బందికి కొంత శిక్షణ కూడా ఇవ్వవలసి ఉంటుంది, అంటే యాటిట్యూడ్ అన్ని డిపార్ట్మెంట్లో కూడా ఉన్నది, ఈ డిపార్ట్మెంట్లో కూడా కొంత యాటిట్యూడ్ ప్రాబ్లం కూడా ఉన్నది, కొంతమంది సరిగ్గా ప్రవర్తించకపోవడం అక్కడక్కడ సెక్యూరిటీ వాళ్ళ దృష్టిలో ఉండటం ఇవన్నీ గమనించి రాష్ట్ర ప్రభుత్వం భక్తుల పాయింట్ ఆఫ్ వ్యూ ఏ రకంగా చేస్తే మంచిది ,తద్వారా మన దేవాలయాల యొక్క పునర్ వైభవం ఒక వైపు తీసుకుంటూ ,రెండో వైపు ఈ గుడిలో అందించే సేవలలో భక్తులు సంతృప్తి పొందే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన అన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచిన జగన్, ధర్నాలు చేయించడం హాస్యాస్పదం: ఎమ్మెల్యే సత్యప్రభ.


**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** గతంలో ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలించిన జగన్ విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి నేడు ధర్నాలు చేయించడం హాస్యాస్పదంగా ఉందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఎద్దేవా చేశారు. వైసీపీ శ్రేణులు శుక్రవారం విద్యుత్ చార్జీలపై నిరసన తెలుపుతూ ధర్నాలు చేయడం పట్ల స్పందిస్తూ ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ హయాంలో ఐదేళ్ల కాలంలో పది సార్లు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించమని వాళ్లే ధర్నాలు చేయడం పట్ల ఆమె ఆక్షేపించారు. 2021 నుండి 2024 మధ్య జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను10 సార్లు పెంచడం జరిగిందని, ఇప్పుడు ఆ పార్టీ నాయకులు విద్యుత్ ధరలు తగ్గించాలని ధర్నాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని , వారి ఆటలు సాగవని,ప్రజలు అన్ని గమనిస్తూ ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయం దాని అనుబంధ రంగాలు,విద్యారంగం,వైద్యరంగం విద్యుత్ రంగం ఇలా అన్ని వ్యవస్థలను తన అనాలోచిత నిర్ణయాలతో భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ధర్నాల పేరిట కొత్త నాటకానికి తెర తీశారన్నారు.సోలార్ విద్యుత్తు, విండ్ విద్యుత్తు రంగాల కంపెనీల పెట్టుబడిదారులను భయపెట్టి రాష్ట్రం నుండి వెళ్లగొట్టిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు చిలక పలుకులు పలుకుతున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని పదోగతి పాలు చేశారు కాబట్టే ప్రజలు విసుగుచెంది ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆ ప్రకటన తెలిపారు.


## ఫిట్స్ తో మృతి చెందిన పశ్చిమ బెంగాల్ కి చెందిన వ్యక్తి



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 28:** పొట్టకూటికోసం ఆంధ్ర రాష్ట్రానికి వలస కూలీగా వచ్చిన గణేష్ మాజీ పిట్స్ రావడంతో శనివారం మృతి చెందాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన 14 మంది వలస కూలీలుగా వచ్చారు. శుక్రవారం కట్టుంగా గ్రామంలో కాలువ గట్టు పై వెళుతుండగా గణేష్ మాజీ 36 ఫిట్స్ వచ్చి సం,,పొదలలో పడుకోగా చికిత్స నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి మృతి చెందాడని చిన్న నాన్న సత్రిన్ మాజీ ఇచ్చిన ఫిర్యాదుతో ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము కేసు నమోద్ చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# రైతు బజార్లు పున ప్రారంభ చర్యలు జెసి







**అమలాపురం , పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28:** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం నడిబొడ్డులో ఉన్న రైతు బజార్ పున ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా %శీ%తి వెల్లడించారు. శని వారం స్థానిక రైతు బజార్ నందు రైతు అవగాహన సదస్సును వివిధమండ లాలకు చెందిన రైతులు ఉద్యాన, మార్కెటింగ్ మత్స్య శాఖల అధికా రులతో నిర్వహించారు ఈ సందర్భంగా జాయిం ట్ కలెక్టర్ మాట్లాడుతూ గత కొంతకాలం క్రితం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మార్కెటింగ్ శాఖ ఆధ్వ ర్యంలో రైతుబజారులు నెలకొల్పినప్పటికీ వివిధ కారణాలు మూలంగా పూర్తిస్థాయిలో నిర్వహణ జరగడంలేదని గుర్తించి పునరుద్ధరణకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాకు సం బంధించి అమలాపురం రాయవరం, రైతు బజార్ల సమస్యలు ఈనెల 18వ తేదీ రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ సహకార మత్స్య శాఖల మంత్రి వర్యులు జిల్లా సమీక్ష కమిటీ సమావేశం దృష్టికి కూడా వచ్చిందని తదనుగుణంగా పునః ప్రారంభానికి చర్యలు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. మార్కెటింగ్ విభాగం వారు రైతు బజారు నిర్వహణకు పటి ష్టమైన చర్యలు చేపట్టు లని, ఉద్యాన శాఖ అధికారులు గ్రామాల లోని కూరగాయలు పండించే రైతులను గుర్తించి దరఖాస్తులు అందించి కూరగాయ లను పండించిన నేరుగా రైతులే ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేకుండా విక్రయాలు జరుపుకునే విధంగా చైతన్య పర చాలని ఆదేశించారు. పూర్తిగా దళారీ వ్యవస్థ లేకుండా రైతు బజార్ నిర్వహణకు పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు అన్ని వస్తువులు ఒకే చోట తాజాగా లభ్యమ య్యేలా చికెన్, మటన్ చేపల దుకాణాలను కూడా ఏర్పాటు చేయా లని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సంఘటితంగా కిరాణా దుకాణాలను మూడిం టిని నెలకొల్పాలని ఆదే శించారు.రైతు బజార్ నిర్వాహకులు వినియోగ దారుల సౌలభ్యం కొరకు స్థానికంగా ఒక క్యాంటీన్ కూడా నెలకొల్పాలని ఆదే శించారు. స్థానిక పుర పాలక సంఘం వారు రోజువారి రైతు బజార్ వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కు తరలిస్తూ పారిశుద్ధ్యన్ని మెరు గుపరచాలని ఆదేశిం చారు. ఆర్టీసీ వారు ఉదయాన్నే కూరగా యలు రైతుల సౌలభ్యం కొరకు నిర్దేశిత రూట్లలో బస్సులు నేరుగా రైతు బజార్ వరకు కూరగా యలను, రైతులను కనీస చార్జీలు వసూలు చేస్తూ తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ మరియు జిల్లా రెవెన్యూ అధికారి ఇన్చార్జ్ కే మాధవి జిల్లా ఉద్యాన శాఖాధికారి బి వి రమణ, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు, జిల్లా మార్కె టింగ్ శాఖ అధికారి కె విశాలాక్షి ఉద్యాన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వాడపల్లి వెంకన్న ఆలయానికి తరలివస్తున్న భక్తజనం





కోనసీమ వెంకన్న దర్శించుకున్న దేవదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ.

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి సన్నిధికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. శనివారం శని త్రయోదశి కావడంతో తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వేలాదిక తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ కోనసీమ చందన వెంకన్నను దర్శించుకున్నారు. వీరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్. చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. వేకువ జామున ఆలయ సన్నిధి లో స్వామివారి మేలుకొలుపు సేవ ఐశ్వర్య లక్ష్మి హెూమం అలంకరణోత్సవం సుప్రభాత సేవ అర్చక స్వాములు ఎంతో ఘనంగా నిర్వహించారు. స్వామి వారి మొదటి హారతితో భక్తులకు దర్శనభాగం కల్పించారు. ఏడువారాల వెంకన్న దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు నిర్వహించి స్వాగతం దర్శించుకున్నారు. ఆలయ సన్నిధిలో నిర్వహించి అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు. శనివారం ఒక్కరోజు స్వామి వారి



ఆదాయం 36,67,044 రూ విరాళంగా వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ చక్రధరావు తెలిపారు.

## ఏసు లోక రక్షకుడు-మంగారావు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 28 :**ఏసుక్రీస్తు ఈ భూమిపై మానవ రూపంలో జన్మించిన మహెూన్నతమైన వ్యక్తి అని చిన్నాయగూడెం సొసైటీ మాజీ డైరెక్టర్ యంత్రప్రగడ మంగా రావు అన్నారు.వెదుళ్ళకుంట లూథరన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు గ్రామ ప్రముఖులైన మంగారావు,జ్యేష్ట శ్రీనివాసరావు,జొన్నలగడ్డ ప్రసాద్,బందెల బెనర్జీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.చర్చి సంఘ కాపరి ఏసురత్నం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు పాపుల పాప పరిహారార్థమై తన రక్తాన్ని చిందించాడన్నారు.క్రైస్తవ మతం ప్రేమ,జాలి,సేవా వంటి వాటిని తెలియజేస్తుందన్నారు.క్రైస్తవ విశ్వాసులు తప్పనిసరిగా బైబిల్ గ్రంధాన్ని అనుసరించి నడుచుకోవాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు.అనంతరం పాస్టర్ యేసు రత్నం ఆధ్వర్యంలో ప్రత్యేక వాక్య సందేశం వినిపించారు. కొవ్వొత్తులు వెలిగించి ప్రార్ధన గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా అతిథులు సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.క్రిస్మస్ను పురస్కరించుకుని చిన్నారులు ప్రదర్శించిన నాటకాలు నృత్యాలు క్రైస్తవ గీతాలు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## అమావాస్య ముందు వచ్చే శని త్రయోదశి ఘనంగాతైలాభిషేకములు



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్28:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం

శని త్రయోదశి సందర్భంగా స్వామి వారికి భక్తులు ఘనంగాతైలాభిషేకములు నిర్వహించారు. ఈసందర్భంగా తైలాభిషేకములు ద్వారా 27లక్షల53వేల7వందల20 రూపాయలు,పరోక్ష పూజలు ద్వారా రూ.5లక్షల89వేల4వందల రూపాయలు,అన్న ప్రసాదం విరాళాలుగా 42వేల8వందల18రూపాయలు మొత్తం వెరసి 33లక్షల85వేల9వందల38రూపాయలు ఆలయానికిఆదాయం వచ్చినదని ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## 30 లీటర్ల నాటు సారాతో ఇరువురి అరెస్ట్




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 28:** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట మండలంలో శనివారం నాటు సారా బట్టీలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ కు వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై రఘునాథరావు ఆయన సిబ్బందితో మల్లిశాల నుండి తిరుమలాయపాలెం వెళ్లే దారిలో సారా బట్టిని ధ్వంసం చేసి మల్లిశాలకు చెందిన నాగేశ్వరావును 20 లీటర్ల నాటు సారాతో అరెస్ట్ చేసి 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే గోవిందపురం రోడ్డు లో నాటు సారా బట్టీ పై దాడి చేసి మల్లిశాలకు చెందిన సత్యనారాయణను అరెస్ట్ చేసి 10లీటర్ల సారా స్వాధీనం చేసుకుని 200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశారు. ఆ ఇరువురిని పెద్దాపురం కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

## సాధికారిత దిశగా వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దాం





- బాలికా సంఘాల ఏర్పాటు
- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ
- జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కార్యక్రమాల నిర్వహణ.
- ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ సూర్యలక్ష్మి.

**అనంతగిరి, పెన్ పవర్ డిసెంబర్ 28 :**కిశోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని మాత శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ సూర్యలక్ష్మి అన్నారు. శనివారం అనంతగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభమైందని, 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు.ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు.

కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందని ఎంపీపీ శెట్టి నిలవేణి పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు, ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు సరైన అవగాహనతో సమిష్టి కృషి అవసరమన్నారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి వున్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాప్ అవుట్స్ తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై జడ్పిటిసి దీసారి గంగరాజు వివరించారు. కార్యక్రమంలో టోకూరు పంచాయతీ సర్పంచ్ కిలో మోస్య, పెదబిడ్డ ఎంపీటీసీ జయశ్రీ, సిడిపిఓ సంతోషి కుమారి, ఏ సి డి పి ఓ అచ్యుతాంబ, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి





ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## చేనేత వస్త్రాలు,హస్తకళ వస్తువుల ప్రదర్శనను సందర్శించిన జేసీ




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 28 :**కాకినాడ జిల్లా పరిపాలనా యంత్రాంగం, నాబార్డు, సెర్ప్ సంయుక్తంగా కాకినాడ ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన వివిధ స్వయం సహాయక సంఘాల మహిళల రూపొందించబడిన చేనేత వస్త్రాలు, హస్తకళ వస్తువుల ప్రదర్శనను శనివారం సాయంత్రం శాసన మండల సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సందర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 జిల్లాల తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఏర్పాటుచేసిన 100 స్టాల్స్ ను ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా, ఎమ్మెల్సీ పద్మశ్రీ సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఇన్చార్జి పీడీ కె శ్రీరమణి, నాబార్డ్ జీఎం వై.సోమునాయుడు, డీఆర్డీఏ ప్రాజెక్ట్ మానేజర్ ఎంఎన్.జిలాని, డీపీఎంలు ఇతర డీఆర్డీఏ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో అడ్వకసి కార్యక్రమం




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 28 :**చేంజెస్ కాకినాడ ఎయిడ్స్ ప్రీవెన్షన్ యూనిట్ లో ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. పుష్ప కుమారి ఆదేశాలతో,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షణ లో కాకినాడ రూరల్ సర్పవరం పోలీస్ వారితో అడ్వకసీ మీటింగ్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ కేవిఆర్ శైలజ డిస్ట్రిక్ట్ ఐసీటీసీ సూపర్వై జర్ ఏ. బుజ్జిబాబు,సర్పవరం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. లలితదేవి,కే.రాధిక హాజరయ్యారు. ముందుగా చేంజెస్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.దుర్గ భవాని మాట్లాడుతూ చేంజెస్ సంస్థ గురించి,కమ్యూనిటికి అందించే సేవలు గురించి వివరించారు.ఈ సందర్భంగా కొంతమంది పోలీస్ వారి వల్ల కమ్యూనిటీ ఎదుర్కొంటున్న సమస్యలు గురించి,అలాగే కమ్యూనిటీనీ కొంతమంది బయట వ్యక్తులు, పోలీస్ వారి పేర్లు చెప్పి తమను మోసం చేసే విధానం గురించి కమ్యూనిటీ వారు పోలీస్ వారికీ వివరించడం జరిగింది. ఉమెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ లలిత మాట్లాడుతూ, అనవసరంగా ఎవరైనా కమ్యూనిటీని ఇబ్బందికి గురి చేస్తే తమ దృష్టికి తీసుకొని రావాలి అని చెప్పారు.చట్టానికి వ్యతిరేకంగా వ్యహరించే వారికి శిక్ష తప్పదు అని చెప్పి, అనవసరంగా ఎవర్ని అరెస్టులు చెయ్యము అని హామీ ఇచ్చి, సైబర్ క్రైమ్స్ గురించి వివరించారు. తరువాత సిపియం శైలజ మాట్లాడుతూ, అందరికి సమన్యాయం అనేది జరగాలి అని చెప్పి, కమ్యూనిటీ వారు చెప్పే విషయాలు ఓపికతో విని,వారి సందేహాలు తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ భవాని, శివ, సునీత, గౌరి, రాము, నాగదుర్గ, సరోజ, గాయత్రి, సుశీల పాల్గొన్నారు.

# మీ భూమి, మీ సొంతం రెవెన్యూ సదస్సులు

**సద్వినియోగం చేసుకోండి - తహసీల్దార్ భుజంగరావు**

**మూలగాడ ,పెన్ పవర్,డిసెంబర్ 28. :** పశ్చిమ నియోజకవర్గం ప్రజల భూసమస్యల పరిష్కారం కో సం రెవెన్యూ సదస్సులను సద్వి నియోగం చేసుకోవాలని ములగాడ మండలం తహసీల్దార్ భుజంగరావు తెలిపారు.59 వ వార్డులో గాజువాక డిపో సమీపంలో ఉన్న శ్రీ గోకుల కృష్ణ యాదవ్ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజల నుండి సాధారణ అర్జీలు వచ్చాయని, భూ సర్వేకి సంబంధించి అర్జీలు వచ్చాయని తెలిపారు. తహసీల్దార్ భుజంగరా వు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ఎటు వంటి దరఖాస్తు రుసుము లేకుండా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. ముఖ్యంగా రీసర్వే లోపాలు, పేర్లు తప్పులు, అడంగల్, సమస్యలను పరిష్కరిస్తున్నామన్నా రు.ఈ కార్యక్రమంలో పరగడ మండల డిప్యూ టీ తాసిల్దార్ రామ, ఆర్ ఐ, సీనియర్ అసిస్టెం ట్, జూనియర్ అసిస్టెంట్, మండల సర్వేర్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సి.హెచ్ రా మ్మోహన్ నాయుడు, జనసేన పార్టీ నియోజక వర్గ సమ న్వయకర్త అంగ ప్రశాంతి, పుర్రె సురేష్ వార్డు ప్రధాన కార్యదర్శి శంకర్, 58 వ వార్డు ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల శీను,రెవెన్యూ అధికా రులు, కూటమి నాయకులు పాల్గొన్నా రు.

# విద్యార్థులపై ప్రతి రోజు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో ఉండాలి





● గురుకుల పాఠశాలను సందర్శించిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 28:** మండలంలోని గురుకుల పాఠశాలలో పదోవ తరగతి చదువు తున్న విద్యార్థి గత వారం రోజులు ముందు పాఠశాల ఆవరణలో ఉన్న చెరువులో పడి మరణించారు. శనివారం పాఠశాలలో సందర్శించి జరిగిన సంఘటన గురించి శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు విద్యార్థులు పైన పర్యేవేక్షంలో ఉండాలి చెడు మార్గంలో వెళ్లె పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

అనంతరంమీడియా ముందు మాట్లాడుతూ... ఈ ఆరు నెలలు కాలంలో గిరిజన ప్రాంతంలో ఉన్న పాఠశాలలో సుమారుగా 62 మంది విద్యార్థులు అనేక కారణాలు వల్ల మరణాలు సంభవించాయి, ఇది కేవలం ప్రభుత్వం నిర్లక్షం వల్లే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి అని అన్నారు, విద్యాశాఖ మంత్రి గిరిజన ప్రాంతంలో ఉన్న పాఠశాలలో ఇన్ని మరణాలు చెందుతున్న కనీసం పట్టించుకోవట్లేదని అన్నారు, గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్పొరేట్ స్కూల్స్ దిశగా మార్చి విద్యార్థులపై ఎప్పటికప్పుడు పాఠశాలల్లో హెల్త్ వర్కర్లు నియమించి మెడికల్ క్యాంప్ లు నిర్వహించి పిల్లలు ఆరోగ్యలపై శ్రద్ధ తీసుకునేవారు, గిరిజన పాఠశాలలో ఇంత మంది విద్యార్థులు మరణాలు చెందుతున్న అధికారులు ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు.

**ఉపాధ్యాయులు లేక విద్యకు దూరం అవుతున్న విద్యార్థులు:**

గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 రోజులు పాటు ఉపాధ్యాయులు లేక విద్య బోధనకు దూరమయ్యారు, గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులు వారియొక్క న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించి విధుల్లోకి తీసుకుని విద్యార్థులకు విద్య అందేలా చూసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు,

ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నూకలమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జైతి రాజులమ్మ,పాఠశాల ప్రిన్సిపాల్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగాటి ముసలీ నాయుడు, మాజీ మాజీ పిఏసిఎస్ చైర్మన్ సూరిబాబు, చీడిపాలెం సర్పంచ్ శోభన్, సీనియర్ నాయకులు రమణ, నర్సి క్రిష్ణ, ఓ. రాంబాబు, త్రినాధ్ ముర్తి పడాల్, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు అర్ధనగ్న దీక్ష

● వాలంటీర్ల పోరాటంతో కూటమి ప్రభుత్వం దిగి రావాల్సిందే.

● జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 28:-** వాలంటీర్ల పోరాటంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దిగిరావలసిందేనని, ఇచ్చిన హామీ అమలు చేయవలసిందేనని, వాలంటీర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. చింతపల్లిలో గ్రామ వాలంటీర్లు చేపట్టిన దీక్షలు మూడవ రోజుకు చేరిన నేపథ్యంలో వాలంటీర్ల దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన వాలంటీర్లతో కలిసి మోకాళ్లపై నిలిచి అర్ధనగ్న దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమిలోని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడటం దురదృష్టకరమన్నారు, ఏ ఓటర్లైతే ఓటు వేసి గెలిపించారో అదే ఓట్లు వేసి ఓడిస్తారన్న విషయాన్ని గమనించాలన్నారు. వాలంటీర్లకు 5 వేల రూపాయలు చాలదని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే,10 వేలు ఇస్తామన్నది చంద్రబాబు కాదా అని నిలదీశారు, ఉద్యోగ భద్రత, బకాయి పడ్డ ఏడు నెలల వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2 లక్షల 60 వేల మంది, ఏ పార్టీకి, ప్రభుత్వానికి బానిసలు కాదని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, వారు అప్పజెప్పే పనులు చేయటమే వాలంటీర్ల కర్తవ్యమన్నారు. ప్రభుత్వం వాలంటీర్లపైన కక్ష సాధింపు ధరణితో ఉందని, వెనకకు తగ్గవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగుదేశం యువ అభిమానులు కూడా ఈ వాలంటీర్ల జాబితాలో ఒక భాగంగా ఉన్నారన్న విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు, కూటమి ప్రభుత్వం వాలంటీర్లపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని, చలో అమరావతికి వస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీ కే వీధి, కొయ్యూరు మండలాల కన్వీనర్ వేములపూడి పరమేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, వాలంటీర్ల సంఘం ప్రతినిధులు విజయ్, సింహాచలం, కొండబాబు, మరియమ్మ, బాలకృష్ణ, రమ్య, శిరీష, వెంకట్రావు తదితరులతో పాటు 17 పంచాయతీలకు చెందిన వాలంటీర్లు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ సూర్యచంద్ర......



**నాతవరం పెన్ పవర్ (డిసెంబర్ 28):** ఆయన ఒక పార్టీకి నియోజకవర్గ ఇన్చార్జ్.. అయినప్పటికీ ఎటువంటి ఆర్భాటాలకు పోలేదు.. సామాన్యుడిలా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఆయన ఎవరో కాదు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర. ఈరోజు నాతవరం పర్యటనలో భాగంగా తాండవ జంక్షన్ నుంచి నాతవరంకు ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం గమనార్హం.

## విద్యుత్ చార్జీల పెంపుపై టిడిపి శ్రేణులు అల్టిమేటం



**గాజువాక :పెన్ పవర్, డిసెంబర్ 29:**విద్యుత్ చార్జీలు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లేదని ప్రసాదుల శ్రీనివాస్ ఉదహరించారు.

అదానితో కుమ్మక్కై ఆంధ్రప్రదేశ్ ప్రజలు తాలూకా హక్కులను తాకట్టు పెట్టి అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచే తప్పుడు అగ్రిమెంట్లు చేసుకొని. 34 వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ప్రజలపై భారం వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. దొంగే దొంగ అనే సామెత గుర్తుకొస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి అమెరికా వంటి దేశాలు చేతుల్లో అభిశంసించని చరిత్ర వైసిపి పార్టీ అని అన్నారు. ఐదేళ్లలో మీరు చేసిన పాపాలు మీకు శాపాలుగా మారాయని ఇప్పటికైనా బుద్ధి మతెచ్చుకొని రాష్ట్ర ప్రజలకు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్. బీసీ సెల్ జిల్లా నాయకులు దొడ్డి సత్య రావు, కూన వెంకట్రావు, శివప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా గడ్డపై అతిపిన్న వయసులో

● సెంచరీ చేసిన మూడో భారత ఆటగాడిగా రికార్డ్

● వైజాగ్ క్రికెటర్ నితీష్ రెడ్డికి అభినందన అనకాపల్లి ఎం.పీ.

● మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాపై మన తెలుగు వాడు తొలి మ్యాచ్‌లో తొలి సెంచరీ సాధించడం అద్భుతం






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం డిసెంబర్. 28** :ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఈ సంవ త్సరం గుర్తుండిపోయేలా చేసిన నితీష్ రెడ్డి కు ఉత్తరాంధ్ర తరపున శు భాభినందనలు.తండ్రి త్యాగానికి ఫలితం ఏంటో యావత్ దేశం అంతా ఈరోజు ముత్యాల రెడ్డి వైపు చూసింది అంటూ ప్రశంసలు కురిపించిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంటు సభ్యు లు డా క్టర్ సి.ఎం రమేష్.బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్బోర్న్ వేదికగా జరుగుతోన్న నాలు గో టెస్టులో విశాఖపట్నం యువకుడు నితీశ్ రెడ్డి సెంచరీ సాధించడం పట్ల అనకాపల్లి ఎం.పీ డాక్ట ర్ సి.ఎం రమేష్ అభినందనలు తెలి యజేసా రు.టీమిండియా కష్టాల్లో ఉన్న సమయంలో వచ్చి అద్భుతమైన బ్యాటింగ్?తో ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న నితిశ్ రెడ్డి ఆట తీరు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభి మాను లను ఆకట్టుకుంది అన్నారు.ఫాలోఆన్ ప్రమా దంలో ఉన్న భారత్?ను అద్భుత శతకంతో ఆదుకొని చిరస్మరణీయ సెంచరీ సాధించిన నితీష్ రెడ్డి ఆట తీరు పట్ల శనివారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఎంతగానో గ ర్వించిన సందర్భం అని పేర్కొన్నారు.ఆసీస్ గడ్డపై అతిపిన్న వయసులో సెంచరీ చేసిన మూ డో భారత ఆటగాడిగా రికార్డ్ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.తీవ్ర ఒత్తిడిలోనూ ఏకా గ్రతను కోల్పోకుండా తొలి శతకం పూర్తి చేసినం దుకు అభినందనలు. నితీశ్ ఆటపై గర్వంగా ఉంది. ఇలానే మున్ముందూ కొనసాగాలని ఆ కాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నితీష్ రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి కి ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు.ఎన్నో కష్టాలు అనుభవించి, త్యాగాలు చేసిన తండ్రి పట్ల గర్వంగా ఉంది అని తండ్రి త్యాగానికి ఫలితం ఏంటో యావత్ దేశం అంతా ఈరోజు ముత్యాల రెడ్డి వైపు చూసింది అని కొనియాడారు.నితీష్ రెడ్డి భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని భారత జట్టు లో కొనసాగి కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేయా లని భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ప్రదర్శనలతో భారత జుట్టుకు విజయాలు అందజేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశా రు.

# వర్షాలకు దెబ్బతిన్న రాజ్మా పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



● పంటలకు బీమా చేయించాలని రైతులకు సూచన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న రాజ్మా, వరి తదితర పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.బి.ఎస్ నందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చింతపల్లి ఏడీఏ జాహ్నవి మరియు జీకే వీధి మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు తో కలిసి గూడెం కొత్త వీధి మండలంలో మొదట దమనపల్లి పంచాయతీ సిగనా పల్లి గ్రామంలో పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న రాజ్మా పంటలను పరిశీలించారు. అనంతరం వరికుప్పలను పరిశీలించారు. అనంతరం సంకడ పంచాయతీ పెద్దజడుమూరు, గూడెం కొత్త వీధిలోని పి.కొత్తూరు గ్రామాలను సందర్శించి వర్షాలకు నష్టపోయిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంట బీమా చేయించుకోవాలని, అలాగే ఈ పంట నమోదు చేయించుకోవాలని చూపించారు. పంట బీమా కు ఈనెల 31వ తేదీ వరకు సమయం ఉందని కావున రైతులు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. దామనాపల్లి పంచాయతీ సిగనాపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కూటమి నాయకులు సాగిన బాలరాజు, మరియు రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు ముచ్చటించారు. రైతుల యొక్క సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి





## వాలంటీర్లు రిలే నిరాహార దీక్షలు

## సంఘీభావం తెలిపిన వైసిపి, సిపిఎం నాయకులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 28:** వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వాలంటీర్ల సంఘం పిలుపుమేరకు వాలంటీర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ మండలంలోని వాలంటీర్లు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వాలంటీర్లకు సంఘీభావం తెలిపిన సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎన్నికలలో గెలిచిన తర్వాత వాలంటీర్లకు పదివేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని చెప్పి, ఇప్పుడు వారిని తొలగించటం మాట తప్పటమే అవుతుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వాలంటీర్లను కొనసాగిస్తూ వారికి పదివేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని గూడెం కొత్త వీధి మండల సిఐటియు కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వైసిపి నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్ వాలంటీర్ల రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వాలంటీర్ల సంఘం అధ్యక్షుడు ముక్కలి గిరి, వాలంటీర్ల నాయకులు గేమ్మెలి బాలరాజు, సేవ ప్రేమ్ కుమార్, మొట్టడం బాలు, పాంగి భీమరాజు, పాంగి కృష్ణ, ముర్ల అబ్బాయి దొర, మచ్చల ఈశ్వరరావు, రవి, ఆనంద్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇసుక టెండర్లు ప్రారంభం







**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** జిల్లాలో మూడు ఇసుక రీచు లకు (భామిని మండలం నేరడి,పసుకుడి,పాలకొండ మండలం చిన మంగళాపురం) టెండర్లు ప్రారంభమయ్యాయి. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక సమక్షంలో శనివారం కలెక్టరేట్లో టెండర్ డబ్బాలకు సీల్ వేయించారు. టెండర్లు వేసేందుకు 2025 జనవరి 3వ తేదీ అఖరని, ఆసక్తి గల టెండరుదారులు రూ.10వేల డీడీని తీసి కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులో ఏర్పాటుచేసిన ప్రత్యేక సెల్ నందు టెండర్లు వేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు, భూగర్భ శాస్త్ర అధికారి జి.శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో లో జాతీయ పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవం

- చిన్నారుల మోములలో చిరునవ్వులు
- కుటుంబాలలో వెల్లివిరిసిన ఆనందం నింపిన రెయిన్బో
- పీడియాట్రిక్ సర్జన్
- డాక్టర్ రవి హిమజ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం డిసెంబర్ 28:** క్లిష్టమైన శస్త్రచికిత్సలతో మెరుగుపడిన చిన్నారులకు ఆత్మీయ సత్కారం.జాతీయ పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవం సందర్బంగా పుట్టుకతో వచ్చిన లోపాలను సంక్లిష్టమైన శస్త్రచికిత్సల ద్వారా మెరుగుపడిన 15 మంది పిల్లలను ఆరిలోవ రెయిన్బో అస్పత్రి శనివారం సత్కరించింది.ఈ సందర్బంగా యూరాలజీ మరియు లాప్రోస్కోపిక్ సర్జరీస్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ రావి హిమజ.రెయిన్బో హాస్పిటల్స్ వైద్యులు మాట్లాడుతూ భారతదేశంలో పుట్టుకతో సంభవిందు లోపాలు కారణంగా మరణాల రేటు10నుండి 20 శాతం ఉన్నట్టు పరిశోధనలు వెల్లడిస్తున్నాయిన్నారు.. పుట్టుకతో వచ్చే లోపాలను శస్త్రచికిత్స ద్వారా నివారించి ఈ మరణాల రేటును తగ్గించుటలో పీడియాట్రిక్ సర్జన్లు నిర్వహించు పాత్ర అత్యంత కీలకమన్నారు. రెయిన్టిటో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ సర్జన్లు, అత్యాధునిక వైద్య పరికరాలతో అనేక క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నరన్నారు.ఈ హాస్పిటల్ లో 27 వారాలకే నెలలు నిండకుండా జన్మించిన శిశువుకు మరియు 850 గ్రాముల బరువు కలిగిన పేగులోని రంధ్రాలకు క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామన్నారు.

## రేషన్ డీలర్ల నియామకం పారదర్శకంగా చేపట్టాలి

- డీలర్ పోస్టులు ఇప్పిస్తామంటూ కొందరు దళారీల రంగప్రవేశం...!
- ఒక్కో పోస్ట్ కి రూ. 4 నుండి 6 లక్షల వరకు వసూళ్లు...!
- మీడియా ముఖంగా మెరిట్ అభ్యర్థులకు భరోసా ఇవ్వాలి
- కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా కొందరి ప్రవర్తన
- సబ్ కలెక్టర్ ని కోరిన జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షులు వంగల దాలి నాయుడు



**కురుపాం / పార్వతీపురం :పెన్ పవర్, డిసెంబర్ - 28:** పార్వతీపురం డివిజన్లోని చౌక ధరల డిపోలకు చెందిన రేషన్ డీలర్ల నియామక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. శనివారం ఆయన పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవను కలిసి డివిజన్లోని 36 రేషన్ డిపో ల డీలర్ల నియామక ప్రక్రియ పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక ఇతరత్రా ప్రలోభాలకు తలొగ్గకుండా డీలర్ల నియామక ప్రక్రియ జరపాలన్నారు. మెరిట్ కే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిరుద్యోగుల ఆశలను నిరాశపరచరాదన్నారు. ఎందుకంటే ఇప్పటికే కొంతమంది దళారులు రంగ ప్రవేశం చేసి రేషన్ డీలర్ పోస్టులు ఇప్పిస్తామంటూ అభ్యర్థులను మభ్యపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కొంతమంది ఆయా పార్టీలకు చెందిన చోటామోటా నాయకుల వద్దకు వెళ్లి ప్రలోభాలకు గురి చేసినట్లు కూడా తెలిసిందన్నారు. ఇదే అదునుగా కొంతమంది ప్రబుద్ధులు రేషన్ డీలర్ పోస్టులు ఇప్పిస్తామంటూ, జాబితా తయారయ్యిందంటూ ఒక్కో డీలర్ పోస్ట్ కు ఆశావాహుల వద్ద రూ. 4 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు వసూలు చేసినట్లు పార్వతీపురంలో చర్చ జరుగుతోందన్నారు. ఇంటర్వ్యూలు జరిగిన కార్యాలయ ప్రాంగణంలో కూడా పలువురు అభ్యర్థులు శనివారం చర్చించుకున్నారన్నారు. ఆ విషయం మా దృష్టికి వచ్చిందన్నారు. కాబట్టి ఒకవేళ నాయకులు, పాలకులు, దళారీలు ఇచ్చే పేర్లును మెరిట్ లిస్టులో పెట్టకుండా, పరీక్షల్లో మెరిట్ సాధించిన వారికే డీలర్ పోస్ట్ లు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులు పారదర్శకతతో కూడిన నీతివంతమైన పాలన అందించాలని తాపత్రయ పడుతుంటే, పార్వతీపురం మన్యం జిల్లాలో మాత్రం కొంతమంది ప్రబుద్ధులు కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తున్నారని ఆ నోట, ఈ నోట వినిపిస్తోందని ఆరోపించారు. కాబట్టి పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి దళారుల జాబితాకు కాకుండా, మెరిట్ జాబితాకే ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు.

మెరిట్ ప్రకారమే ఉద్యోగాలు

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ మెరిట్ ప్రకారమే ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బయట వదంతులు నమ్మరాదని, దళారులను నమ్మరాదాన్నారు. మెరిట్ ప్రకారమే డీలర్ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# దక్షిణ భారతదేశంలో భామిని బ్లాక్ టాప్

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** నీతి ఆయోగ్ డెల్టా ర్యాంకింగ్స్‌లో పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆశావహ (ఆస్పిరేషనల్) బ్లాక్ దక్షిణ భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. భామిని ఆస్పిరేషనల్ బ్లాక్ సూచికలలో మంచి ర్యాంకింగ్‌ను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లోని 15 బ్లాక్‌లు, జోన్ - 3 క్రింద ఉన్న దక్షిణ భారతదేశంలోని (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక) రాష్ట్రాల్లోని దాదాపు వంద బ్లాకులలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ ప్రతి త్రైమాసికంలో సూచికల సాధనను విశ్లేషిస్తుంది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన బ్లాకులను ప్రకటిస్తుంది. ఈ త్రైమాసికంలో భామిని ఆస్పిరేషనల్ బ్లాక్ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో ఉంది ప్రోత్సాహకంగా రూ.1.50 కోట్లు పొందింది. విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం, వ్యవసాయం, జీవనోపాధి అభివృద్ధి, మౌలిక సదుపాయాల విభాగాల్లో నీతి ఆయోగ్ సూచికలలో భాగంగా పదో తరగతి పరీక్షలో 93 శాతం ఉత్తీర్ణత సాధించడంలో, వంద శాతం భూ ఆరోగ్య కార్డుల పంపిణీ, 20 గ్రామ పంచాయతీలను టిబి ముక్త్ భారత్ లో భాగంగా టిబి రహితంగా ప్రకటించడంలో, బతిలి, బాలేరు, భామిని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీ స్త్రీలను వంద శాతం గుర్తించడం - నమోదు చేయడం , సహజ వ్యవసాయంలో ప్రోత్సాహం, పంట మార్పిడి, వందశాతం సబ్సిడీపై చిరు ధాన్యాలు విత్తనాల పంపిణీ, మొక్కజొన్న విస్తీర్ణం 9 ఎకరాల నుంచి 250 ఎకరాలకు విస్తీర్ణంకు పెంచడం వంటి అంశాలలో మంచి ప్రగతి కనబరిచింది.

ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ 2023 మార్చి నెలలో ప్రారంభమైంది.



పార్వతీపురం మన్యం జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించడమే కాకుండా, నీతి ఆయోగ్ సూచికలలో 2023 సంవత్సరంలో అగ్రస్థానంలో నిలిచి రూ.3.50 కోట్ల ప్రోత్సాహకాన్ని పొందింది.

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఈ ఘనత సాధించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సూచీలను అనుసరించి ప్రోత్సాహక నిధులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే స్ఫూర్తితో బ్లాకు అభివృద్ధిలో ర్యాంకును కొనసాగించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తహీనత నియంత్రణను దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో బ్లాక్ కోఆర్డినేటర్ కె మహేశ్వర్‌రావు, జిల్లా ప్లానింగ్ అధికారి పి వీరరాజు పాల్గొన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రి నిర్మాణం





**కురుపాం /సాలూరు/ పార్వతీపురం, డిసెంబర్ - 28:** అత్యాధునిక సౌకర్యాలతో వంద పడకల ఆసుపత్రి పునఃనిర్మాణ పనులు జరగాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి గుత్తేదారులను ఆదేశించారు. శనివారం సాలూరు పట్టణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని కొత్తగా వంద పడకల ఆసుపత్రిగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆసుపత్రి నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ 2025 మార్చి నాటికి ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు. సమష్టి కృషితో ఆసుపత్రిని అభివృద్ధిపదంలో ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుందామని ఆమె అన్నారు. ప్రస్తుతం ఉన్న ముప్పై పడకల ఆసుపత్రిలో కేవలం పద్దెనిమిది పథకాలు మాత్రమే పని చేస్తున్నాయని అన్నారు. వర్షాకాలంలో రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులు పడుకోవడం వల్ల ఇబ్బందులకు పడవలసి వస్తోందని పేర్కొన్నారు. సరైన సమయంలో కరెంట్ పోవడం, ఆసుపత్రికి జనరేటర్ లేకపోవడం, త్రాగు నీటి సరఫరా లేకపోవడం లాంటి సమస్యలను పరిష్కారమే వంద పడకల ఆసుపత్రి నిర్మాణమని మంత్రి అన్నారు. 2019 లో శంకుస్థాపన చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులను గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల నత్తనడకన సాగాయని అన్నారు. ఆసుపత్రి ఆవరణలో సెక్యూరిటీ గదిని ఏర్పాటు చేసి, ఎవరు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళు తున్నారో నమోదు చేయాలని సూచించారు. పేషంట్లు డాక్టర్లతో దురుసుగా ప్రవర్తించకూడదని కోరారు. డాక్టర్లు కూడా రోగుల పట్ల అభిమానంతో మెలగాలని, మంచి మాటలే రోగిలో ధైర్యాన్ని నింపుతుందని తెలిపారు. ఆసుపత్రి మొత్తం సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని అన్నారు.

2019లో టీడీపీ ప్రభుత్వం హయాంలోనే వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన చేసామని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం హయాంలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. ఆసుపత్రిలో ఎవరెవరు డాక్టర్ లు వున్నారో వారి పేరుతో బోర్డులు ఏర్పాటు చేయాలని, వార్డు పేరు, సిబ్బంది వున్నారో, లేదో తెలిపే సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగులకు ఇబ్బంది లేకుండా వార్డులపై సంబంధించిన ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎటువంటి అసౌకర్యాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. పనులన్నీ మూడు నెలల్లోగా పూర్తి చేసి, ఆసుపత్రిని అందుబాటులోకి వచ్చేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి కాంపౌండ్ మొత్తం ఎత్తుపల్లాలు లేకుండా రహదారి నిర్మాణం చేపట్టాని, రోగులకు, స్ట్రేచ్చర్ కు ఇబ్బందులు కలగకూడదని తెలిపారు. మంచి నీటి ట్యాంకర్ మంజూరు చేయడం జరిగిందని, గర్భిణీలకు, బాలింతల కొరకు వేడి నీటి సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఆసుపత్రిలో ప్రతీ గదిలోని లైట్లు, ఫ్యాన్లు కచ్చితంగా ఉండాలని, పాడైపోయిన స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి, నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆసుపత్రి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలని, డాక్టర్లు ఆసుపత్రిలో ఉండే సమయం, వెళ్లే సమయం రోగులకు తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగులకు అవసరమైన సమాచారాన్ని అందించడానికి సీనియర్ సిబ్బందిలో ఒకరిని రిసెప్షన్ గా ఉంచాలని ఆమె తెలిపారు. ఆసుపత్రిలో ఉండే మందుల పేర్లను ప్రతీ గదిలో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ వైద్యం సాధ్యం కాని రోగులను మాత్రమే వేరే ఆసుపత్రులకు రిఫర్ చేయాలని, సాధ్యమైనంత వరకు ఇక్కడే వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. మందులను బయట కొనుక్కోమని ఎవరిని బలవంతపెట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ఒక గదిని ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ సందర్బంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ హోదాలో మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు గుమ్మడి సంధ్యారాణి, వైకుంతపు హర్షవర్ధన్, కారేపు చంద్రరావు, కాళ్ళ శ్రీను లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం, హెచ్ ఓ డా:కె.వి.ఎస్ పద్మావతి, సాలూరు ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా: ఎ.కె. రత్న కుమారి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ జన్మదిన వేడుకలు



**పరవాడ ( పెన్ పవర్) డిసెంబర్ 28**: ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ జన్మదిన వేడుకలు స్థానిక వై.సి.పి పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ శ్యాం సుందర్ ఆధ్వర్యంలో మండల అధికారులు, వారి సిబ్బంది తో కలిసి వారి సమక్షంలో కేక్ కట్ చేయించి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పైల వెంకట పద్మ లక్ష్మీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు




**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 28:**దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంలో మాజీ ప్రధాని చేసిన సేవలు అమోఘం అని వడ్లపూడి విశాఖ స్టీల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. శుక్రవారం జీవీఎంసీ 87 వార్డు లక్ష్మిపురం కూడలి వద్ద వడ్లపూడి విశాఖ స్టీల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని దివంగత నేత మన్మోహన్ సింగ్ చిత్ర పటం ముందు కొవ్వొత్తులు తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ దేశాన్ని సామాజిక అభివృద్ధి కి ప్రాధాన్యం ఇవ్వడం లో, మరియు ప్రపంచ ఆర్థిక రంగంలో దేశం పేరు ప్రఖ్యాతిని చాటడంలో మన్మోహన్ సింగ్ పాత్ర కీలకమని ఆయన దేశానికీ చేసిన సేవలు మర్చిపోలేనవని అన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రెసిడెంట్ అప్పలరాజు, సెక్రటరీ మాటూరి రాము, మెంబెర్స్ జి.విరినాయుడు,బోండా ఈశ్వర్రావు, మిద్ది రాము, కే. ఈశ్వర్రావు,గ్రామ సభ్యులు కర్రీ కృష్ణ, గౌరీ, ఆనంద్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## యువజన ఉత్సవాలు వాయిదా

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబరు 28 :** ఈనెల 31వ తేదీన నిర్వహించనున్న యువజన ఉత్సవాలను వాయిదా వేస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కే వెంకట ఉజ్వల్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించడం జరిగిందని, ఈ మేరకు యువజన ఉత్సవాలను వాయిదా వేయడం జరిగిందని ఆయన వివరించారు. తదుపరి నిర్వహణ తేదీలను ప్రకటిస్తామని, వాటిని గమనించి యువత హాజరుకావాలని ఆయన కోరారు.

## ఐటీడీఏ పీవో చొరవతో కంటారం పిహెచ్సికి ఆర్వో ప్లాంట్...!



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 28:**

పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆర్వో ప్లాంట్ ప్రారంభించారు. గత కొన్ని నెలల క్రితం ఐటీడీఏ పీవో అభిషేక్ కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించినప్పుడు ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రానికి ఆర్వో ప్లాంట్ మంజూరు చేయాలని అడగగా వెంటనే స్పందించిన ఐటీడీఏ పీవో అభిషేక్ కంటారం పీహెచ్సీకి మంజూరు చేయడం జరిగింది. శనివారం ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## కట్టుదిట్టంగా పిసా ఎన్నికలు నిర్వహించాలి.

శిక్షణ తరగతుల్లో ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్.



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 28:**ప్రభుత్వం గిరిజన చట్టాలను అనుసరించి కల్పిస్తున్న పిసా కమిటీ ఎన్నికల విధులను ప్రిసైడింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్, పరిపాలన అధికారి బాలమురళీకృష్ణ లు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో పిసా ఎన్నికలపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... మండలంలోని 33 పంచాయతీల్లో 258 గ్రామాలకు గాను ,47 గ్రామాల్లో ఈ పిసా ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ గ్రామాల్లో ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ప్రజలు ఎన్నుకుంటారని అన్నారు. ఈ కమిటీలకు సర్పంచ్ అధ్యక్షులుగా వ్యవయరిస్తారన్నారు. ఈ నెల 31 నుంచి జనవరి 2 వ తేదీ వరకు వీటిపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. 3,4 తేదీలలో ఎన్నికలు నిర్వహించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ ఎన్నికలకు గ్రామ జనాభాలో మూడు వంతుల ఓటర్లు హాజరుకావాలన్నారు. 50 మంది గిరిజనులు తక్కువ లేకుండా కచ్చితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికార్లు రాంబాబు, నాగభూషణం, అర్ డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి సాయి కృష్ణ , ఇరిగేషన్ జె ఈ రామకృష్ణ, పరిపాలన అధికారి బాల మురళీకృష్ణ,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శులు, ఇతర సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ హబ్ దిశగా అడుగులు...

**విజయవాడ, డిసెంబర్ 28, పెన్ పవర్:** రాబోయే ఐదేళ్లలో ఏపీని ఐటి హబ్‌గా మార్చేందుకు మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతోపాటు ఉపాధి కల్పన సబ్ కమిటీ ఛైర్మన్‌గా లోకేష్ రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించేందుకు కృషి చేస్తున్నారు. 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పని చేస్తున్నారు.గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవంతో నారా లోకేష్.. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా.. డీప్ టెక్‌ను అభివృద్ధి చేసి.. తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని లోకేష్ సంకల్పించారు. ఇందులో భాగంగా ఇన్నొవేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఫిజిక్స్ వాలాతో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

1.గత ఆరు నెలలుగా లోకేష్ చేసిన కృషి ఫలితంగా గూగుల్ క్లౌడ్, టీసీఎస్ వంటి కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను స్థాపించేందుకు ముందుకు వచ్చాయి.

2.ఇప్పటికే 5 వేల మందికి ఉపాధి కల్పిస్తున్న హెచ్‌సీఎల్, మరో 15 వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించడానికి ముందుకు వచ్చింది. లోకేష్‌తో చర్చల అనంతరం ఫాక్స్ కాన్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది.

3.ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అక్టోబర్ 25 నుంచి వారంరోజుల పాటు లోకేష్ అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహా ప్రధాన అమెరికా నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు.

4.టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి.. రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించారు.

5.ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటీ, ఎలక్ట్రానిక్స్ పాలసీలను లోకేష్ ప్రకటించారు. దేశంలో మరే రాష్ట్రంలోని లేని విధంగా ప్రోత్సాహకాలతో 2024-29 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ అండ్ డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు.



6.కేవలం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ పరిశ్రమలపైనే కాకుండా.. ఇతర భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించేందుకు లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నారు. లోకేష్ చొరవతో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు టాటా గ్రూప్ సిద్ధమైంది.

7.రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్ల స్థాపనకు రిలయన్స్ ఎనర్జీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఆదిత్యమిట్టల్‌తో మంత్రి లోకేష్ జరిపిన వీడియోకాల్ చర్చలు ఫలించాయి. రెండుదశలుగా రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో రూ. 1,40,000 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ముందుకు వచ్చింది. జనవరిలో రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని నరేంద్రమోదీ అనకాపల్లి వద్ద ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేయనున్నారు.

8.ముంబయిలో మంత్రి లోకేష్ జరిపిన చర్చల ఫలితంగా.. వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికీ గోల్డ్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తంచేసింది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.60 వేల కోట్లతో 10వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను స్థాపించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది.

9.రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ కింద చేపట్టిన 3 ప్రాజెక్టుల కోసం.. మొబైల్ టవర్లు, రైట్ ఆఫ్ వే కోసం భూమి కేటాయింపులు, అనుమతులు మంజూరు చేశారు. గిరిజన, గిరిజనేతర మారుమూల ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారు.

10.రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ అమలులో భాగంగా జీవోల జారీ రిజిస్టర్ పోర్టల్‌ను పునరుద్ధరించారు. ఈ-కేబినెట్ ప్రాజెక్టుని విజయవంతంగా అమలు చేస్తున్నారు. పౌరులకు సంబంధించిన 134న రకాల సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా అందించేలా మెటాతో కీలక ఒప్పందం చేసుకున్నారు.

# కర్ణాటకలో అలా... విశాఖలో ఇలా

**విశాఖపట్టణం, డిసెంబర్ 28, పెన్ పవర్:** ప్రజల పోరాటానికి, వారి సెంటిమెంట్‌కు భిన్నంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. ఇదే సమయంలో నష్టాల్లో ఉన్న కర్ణాటకలోని స్టీల్‌ప్లాంట్‌కు రూ.15 వేల కోట్లు ఆర్థిక సాయం అందించేందుకు సిద్ధంగా ఉంది. వైజాగ్ స్టీల్‌ప్లాట్ పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్ష పట్ల అధికార టీడీపీ, జనసేన కనీసం స్పందించటం లేదు. టీడీపీ, జనసేన పార్టీల వైఖరిపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.కర్ణాటకలోని భద్రావతిలో ఉన్న చారిత్రాత్మకమైన సర్ ఎం. విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీని పునరుద్ధరించేందుకు.. కేంద్ర ప్రభుత్వం రూ.15,000 కోట్లు వెచ్చించనుంది. ఈ ప్రణాళికలను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ధ్రువీకరించారు. రాష్ట్రంలో పారిశ్రామిక, ఉపాధి వృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం ఎటువంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టడం లేదు. పైగా ప్లాంట్‌ను మరింత నష్టాల్లో కూరుకుపోయే విధంగా చేసేందుకు ఒక్కో విభాగంగాన్ని ప్రైవేటీకరిస్తున్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ కానివ్వబోమని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సీఎం చంద్రబాబు ఆఫ్ ది రికార్డు పేరుతో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సందర్భంలో.. నష్టాల్లో ఉన్నప్పుడు ఏం చేస్తామని అంటున్నారు.పవన్ కళ్యాణ్ అయితే ఏకంగా మాట్లాడటమే మానేశారు. పక్క రాష్ట్రంలో నష్టాల్లో ఉన్న స్టీల్‌ప్లాంట్‌కు రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నప్పుడు, రాష్ట్రంలోని స్టీల్‌ప్లాంట్‌కు ఎటువంటి ఆర్థిక సాయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. కానీ రాష్ట్రంలోని అధికార టీడీపీ, జనసేన మాత్రం కనీసం మాట్లాడం లేదు. కేంద్రంలో మంత్రి పదువులు తీసుకున్న టీడీపీ ఎందుకంత అలసత్వం ప్రదర్శిస్తోందో తెలియడం లేదు. వైజాగ్ ఎంపీ భరత్ కానీ, గతంలో స్టీల్‌ప్లాంట్ గురించి మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కానీ కనీసం స్పందించటం లేదు.ఇప్పుడు మరోకొత్త స్టీల్‌ప్లాట్ అంశాన్ని ముందుకు తీసుకొచ్చారు. ప్రభుత్వ రంగ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు సిద్ధపడిన చంద్రబాబు, ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఖనిజం ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కోరుతున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సమీపంలో అనకాపల్లిలో నక్కపల్లిలో ఏర్పాటు కానున్న ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్ ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మద్దతు ఇస్తున్నారు. అంటే దీన్ని బూచిగా చూపించి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ఖతం చేయాలని చూస్తున్నారని కార్మిక సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.వాస్తవానికి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు దగ్గర స్టీల్‌ప్లాంట్ పెట్టడం శ్రేయస్కారం కాదు. ఎందుకంటే ఇప్పటికే ఒక భారీ స్టీల్‌ప్లాంట్ అక్కడ ఉంది. దీనివల్ల కొత్తగా పెట్టే స్టీల్‌ప్లాంట్‌కు లాభం రాదు. ప్రభుత్వ రంగ స్టీల్‌ప్లాంట్‌కు సమీపంలో ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్ పెట్టేందుకు ముందుకు రావడం, అందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వడంలోనే వారి ఉద్దేశ్యం స్పష్టం అవుతోందని కార్మిక సంఘాల నేత నర్సింగ్ రావు వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేయడంలోని భాగమే ఈ ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్‌కు మద్దుతు ఇవ్వడమని పేర్కొన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఖనిజం కేటాయించాలని, ముడి ఖనిజం లేకపోవడంతోనే అక్కడ ఇబ్బందులు వస్తున్నాయని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. కానీ ఇంకా ఏర్పాటే కాని ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం ముడి ఖనిజం ఇవ్వాలని రాష్ట్ర

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కోరుతున్నారని అన్నారు.ఇటీవలి ప్రధానిని కలిసిన సీఎం చంద్రబాబు.. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చేడాలని ప్రధానిని కోరారు. దీంతో పాటు ఈ సంస్థ ఏర్పాటుకు వివిధ శాఖలకు సంబంధించి అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలని విన్నవించారు. సాంకేతిక ఇబ్బందులు తొలగితే ప్రాజెక్టు వేగంగా పట్టాలు ఎక్కుతుందని, దీనికోసం సహకరించాని సీఎం కోరారుకానీ ప్రధాని మోదీ వద్ద సీఎం చంద్రబాబు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం మాట్లాడ లేదు. దీనిపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. వైజాగ్ లాంటి ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా జరిగాయి. చంద్రబాబు వైఖరి మోసపూరితంగా ఉందని సీఐటీయూ నేతలు విమర్శించారు. ఎన్నికల ముందు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కాపాడేందుకు హామీ ఇచ్చారని, ఇప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ గురించి కాకుండా, ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్ గురించి ప్రధాని వద్ద డిమాండ్ చేయడం దారుణమన్నారు.

# డెడ్ బాడీ పార్శిల్ లో విస్తుపోయే నిజాలు

**విజయవాడ, డిసెంబర్ 28, పెన్ పవర్:** ఉండిలో డెడ్‌బాడీ డోర్ డెలివరీని కేసును పోలీసులు చేధించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు శ్రీధర్ వర్మ అలియాస్ సుధీర్ వర్మతో పాటు అతని రెండో భార్య రేవతి మూడో భార్య సుష్మలను అరెస్ట్ చేశారు. రేవతి అక్క తులసి పేరిట ఉన్న ఆస్తి కోసం అమాయకుడిని హత్య చేసి ఆ శవాన్ని మహిళ ఇంటికి పార్సిల్ పంపి ఆపై బెదిరింపులకు పాల్పడినట్టు గుర్తించారు. నిందితుల వివరాలను పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ నయీం అస్మీ వెల్లడించారు.ఉండి మండలం యండగండి గ్రామంలో ముదునూరి రంగరాజు నివాసానికి చెక్క పెట్టెలో మృతదేహం డెలివరీ చేసిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సొంత వదినను బెదిరించి భయపెట్టడానికి గ్రామానికి చెందిన పర్లయ్యను హత్య చేసి చెక్కపెట్టెలో డెలివరీ చేసినట్టు నిందితులు అంగీకరించారు. నిందితుడి రెండో భార్య రేవతి అక్క పేరుతో ఉన్న మూడెకరాల పొలం కోసమే ఈ డ్రామా నడిచినట్టు జిల్లా పోలీసులుప్రకటించారు.గ్రామానికి చెందిన పర్లయ్యను ప్రధాన నిందితుడు తిరుమాని శ్రీధర్ వర్మ హత్య చేసి చెక్కపెట్టెలో తన మూడో భార్య సాయంతో ఆటోలో తులసి ఇంటికి పంపినట్టు గుర్తించారు.శ్రీధర్ వర్మ రెండో భార్య రేవతి అక్క సాగి తులసి పేరిట ఉన్న మూడెకరాల పొలాన్ని కాజేయడానికి ఈ హత్యకు పాల్పడినట్టు గుర్తించారు.చెక్క పెట్టెలో శవాన్ని పంపి హత్య కేసులో ఇరుక్కుంటావని బెదిరించి ఆమెను బెదిరించే ప్రయత్నం బెడిసికొట్టింది. నిందితుడు శ్రీధర్‌వర్మ కూలీ పనికోసం వచ్చిన కాళ్ల గ్రామానికి చెందిన గాంధీనగరం వాసి బర్రె పర్లయ్యను నిందితుడు శ్రీధర్ వర్మ గొంతుకు ఉరి బిగించి హత్య చేశాడు. కాళ్ల మండలం కోపల్లె నుంచి ఉండి వచ్చే వాంద్రం దారిలో పర్లయ్యను నిందితుడు హత్య చేశాడు.కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం మల్లంపూడి గ్రామానికి చెందిన తిరుమాని శ్రీధర్ వర్మ అమ్మాయిలకు వల వేయడంలో దిట్ట. శ్రీధర్ వర్మకు మొదట ఎలిజబెత్ రాణితో పెళ్లైంది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సోషల్ మీడియాలో మహిళలను వలపన్నడంలో ఆరితేరాడు. తనది కూడా క్షత్రియ సామాజిక వర్గమేనని నమ్మించి యండగండికి చెందిన రేవతిని పదేళ్ల క్రితం ఆలయంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత గణపవరం మండలానికి చెందిన సుష్మను కూడా వివాహం చేసుకున్నాడు.రేవతి అక్క పేరుతో ఉన్న ఆస్తిని కాజేయడానికి పథకం పన్నిన శ్రీధర్ వర్మకు అతని ఇద్దరు భార్యలు సహకరించారు. సొంత అక్కను బెదిరించి ఆస్తిని కాజేయాలనే ప్లాన్‌కు తులసి సోదరి రేవతి సహకరించింది. తులసికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఇంటి నిర్మాణం జరుగుతోంది. ఈ ఇంటికి క్షత్రియ సేవా సంఘం నుంచి నిర్మాణ సామాగ్రిని అందిస్తున్నట్టు నమ్మించారు.ఈ క్రమంలో శవాన్ని ఇంటికి పంపడం ద్వారా తులసిని భయపెట్టాలని ప్లాన్ చేశారు. ఈ క్రమంలో శవం దొరక్క పోవడంతో ఒంటరిగా ఉంటున్న పర్లయ్యను హత్యచేసిన ఆ శవాన్ని చెక్కపెట్టెలో తులసి ఇంటికి పంపారు. మొదటి రోజు వర్షంలో కారు టైర్ పంక్చర్ కావడంతో పెట్టెను గాంధీనగరంలో ఇంట్లో ఉంచారు. మర్నాడు ఆటోలో యండగండిలోని తులసి ఇంటికి పార్సిల్ పంపారని ఉండి పోలీసులు వివరించారు.ఎలక్ట్రిక్ సామానులు వచ్చాయని చెక్క పెట్టె తెరిచిన తులసికి అందులో శవం చూసి భయపడింది. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్న శ్రీధర్ వర్మ శవం విషయం బయటకు పొక్కకుండా తాను చూసుకుంటానని ఆస్తి పత్రాలపై సంతకాలు చేయాలని ఒత్తిడి చేశారు. సంతకాలు చేయకపోతే ఆమెను కూడా శవంగా మారుస్తామని బెదిరించారు. ఫోన్ కూడా లాగేసుకోవడంతో తులసి షాక్‌కు గురైంది. ఈ లోపు టాయ్‌లెట్‌కు వెళ్తానని చెప్పిన తులసి మరో ఫోన్ నుంచి గ్రామస్తులకు సమాచారం అందించింది. దీంతో తులసి ఇంటికి కొందరు చేరుకోవడంతో శ్రీధర్యండగొండిలో శవం విషయం బయటకు పొక్కడంతో శ్రీధర్ వర్మ మూడో భార్య సుష్మ, కూతురితో కలిసి కృష్ణాజిల్లా బంటుమిల్లి మీదుగా మంగినపూడి చేరుకున్నాడు. తాళ్లపాలెంలో కారును విడిచి గ్రామంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. పోలీసులు ఆరా తీయడంతో గ్రామంలోకి కొత్తగా వచ్చిన వారి గురించి పోలీసులకు సమాచారం అందింది. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడంతో కేసు మిస్టరీ వీడింది. నిందితుడి బ్యాంకు ఖాతాల్లో కోట్ల నగదు ఉండటం గుర్తించిన పోలీసులు అతని వ్యవహారాలపై ఆరా తీస్తున్నారు.

## ఏపీలో కేబినెట్ విస్తరణ.. ?



**విజయవాడ, డిసెంబర్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందన్న ప్రచారం జరుగుతుంది. జనవరి ఎనిమిదో తేదీన ఈ విస్తరణ ఉండే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న కేబినెట్ నుంచి కొందరిని తప్పించి మరికొందరికి అవకాశం కల్పించడమే కాకుండా జనసేన నేత నాగబాబును కేబినెట్ లోకి చేర్చుకోవడం కూడా ఆరోజే జరుగుతుందని చెబుతున్నారు. నాగబాబుకు మంత్రి పదవి గ్యారంటీ అయింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే స్పష్టం చేశారు. ఐదు నెలల తర్వాత ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పోస్టుల్లో ఒకటి నాగబాబుకు ఇవ్వడం కూడా దాదాపుగా ఖాయమైంది. అయితే నాగబాబు కేబినెట్ లో చేరిక వార్త చంద్రబాబు చెప్పి పక్షం రోజులు దాటుతున్నా ఇంకా ఆయన కేబినెట్ లో చేరలేదు.నాగబాబుతో పాటు మరికొందరిని మంత్రివర్గంలోకి చేర్చుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం కేబినెట్ లో 25 మంది ఉన్నప్పటికీ నలుగురైదుగురు ప్రస్తుత మంత్రి వర్గ సభ్యుల విషయంలో చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. వారి పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలను తెప్పించకుంటూ వారికి మార్కులను కూడా చంద్రబాబు కేటాయిస్తున్నారు. అట్టడుగున ఉన్న నలుగురిని మంత్రివర్గం నుంచి తప్పించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న యోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నట్లు తెలిసింది. మంచి మార్కులు పొందిన వారిలో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, నారా లోకేష్, అనిత, నారాయణ, గొట్టిపాటి రవికుమార్ వంటి వారు ఉన్నారు. అయితే మిగిలిన వారిలో మరీ వీక్ గా నలుగురు ఉన్నట్లు చెబుతున్నారు.2024లో కూటమి ప్రభుత్వం గెలిచిన తర్వాత చంద్రబాబు ఈసారి సీనియర్ నేతలను పక్కన పెట్టారు. తొలిసారి గెలిచినా వారికి మంత్రి పదవులను కట్టబెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు తన మంత్రి వర్గంలో తొలి సారి గెలిచిన వారికి మంత్రిపదవులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే సీనియర్లు కొంత అసంతృప్తితో ఉన్నప్పటికీ కక్కలేక, మింగలేక కొందరు నేతలు తమ అసంతృప్తిని అలాగే అణిచిపెట్టుకుని ఉన్నారు. సామాజికవర్గం పరంగా కూడా లెక్కలు వేసి మరీ చంద్రబాబు కేబినెట్ లోకి తీసుకున్నారు. అయితే కొందరు చంద్రబాబు అంచనాలకు అందుకోలేని విధంగా మంత్రులు పనితీరు ఉంది. అంతేకాకుండా వారి వల్ల పార్టీలో లేనిపోని తలనొప్పులు వస్తుండటం కూడా ఏరివేతకు కారణం అని చెబుతున్నారు.జిల్లాల్లో నేతలను సమన్వయం చేసుకోలేకపోవడంతో పాటు తమకు కేటాయించిన శాఖలపై పట్టు సంపాదించకపోవడంతో పాటు అధికార యంత్రాంగం పై కూడా గ్రిప్ లేకపోవడం కూడా చంద్రబాబు మంత్రులను తీసివేయడానికి కారణమని చెబుతున్నారు. కీలకమైన శాఖలను నమ్మి అప్పగించినా వారి పనితీరు సరిగా లేకపోవడంతో విమర్శలను ఎదుర్కొనాల్సి వస్తుందని కూడా అభిప్రాయపడుతున్నారు. అయితే ఏడాది కూడా గడవకముందే పనితీరును ఎలా బేరీజు వేస్తారన్న ప్రశ్నలు వినపడుతున్నాయి. అయితే మంత్రులను తొలగించకపోతే మిగిలిన వారిలో భయం ఉండదని, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు కూడా కొందరు స్పందించకపోవడంపై కూడా చంద్రబాబు అసహనంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## వైసీపీకీ ఇంతియాజ్ రాజీనామా

**కర్నూలు, డిసెంబర్ 28, పెన్ పవర్:** వైఎస్ఆర్సీపీకి మరో గట్టి షాక్ తగిలింది. మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ పార్టీకి రాజీనామా చేశారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. ఈ రాజీనామా వైసీపీ అధినేత జగన్ కు ఊహించని షాక్ లాంటిదే. ఎందుకంటే సిట్టింగ్ ఎమ్మెల్యేను కూడా కాదని అప్పటికప్పుడు ఆయనతో వీఆర్ఎస్ ఇప్పించి మరీ టిక్కెట్ ఇచ్చారు. కానీ ఆయన ఓడిపోయారు. ఇప్పుడు నేరుగా పార్టీకే గుడ్ బై చెప్పారు.ఇక నుంచి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆయన చెబుతున్నారు.ఇంతియాజ్ అహ్మద్ గత ఎన్నికల నామినేషన్ల రోజు వరకూ ఐఏఎస్ ఆఫీసర్‌గా ఉన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు మంచి ప్రాధాన్యత లభించింది. కృష్ణా జిల్లాకు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. రిటైర్మెంట్ దగ్గర పడటంతో ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని ఆసక్తి వ్యక్తం చేయగానే ఆయనకు జగన్ టిక్కెట్ కేటాయించారు. టిక్కెట్ల కోసం భారీ పోటీ ఉన్నప్పటికీ కర్నూలు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చారు. కర్నూలులో అప్పటికే వైసీపీలో రెండు వర్గాలు ఉన్నాయి. ఎస్వీ మోహన్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ వర్గాలున్నాయి. టికెట్ ఆశించిన ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు రాజ్యసభ సీటు ఇస్తానని, మాజీ ఎస్వీ మోహన్‌రెడ్డికి వైసీపీ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తామని జగన్ హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరులో నిర్వహించిన సిద్ధం సభలో హఫీజ్ ఖాన్‌ను రెండేళ్లలో వచ్చే రాజ్యసభ ఎన్నికల్లో రాజ్యసభకు పంపుతానని సీఎం జగన్ ప్రకటించారు. కానీ సమీప భవిష్యత్ లో మళ్లీ రాజ్యసభ స్థానాలు వైసీపీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఎన్నికల సమయంలోనే ఈ రెండు వర్గాలు పని చేయలేదు. దాంతో ఇంతియాజ్ అహ్మద్ ఘోరంగా ఓడిపోయారు. రాజకీయాలకు కొత్త అయిన ఇంతియాజ్ అహ్మద్ కు ప్రత్యేకమైన వర్గం అంటూ లేదు. దీంతో ఆయన కొన్ని రోజులుగా రాజకీయంగా ఏమీ చేయలేకపోతున్నారు. అటు ఎస్వీ మోహన్ రెడ్డి, ఇటు హఫీజ్ ఖాన్ తమ అనుచరులతో తామే వైసీపీ ఇంచార్జ్ అన్నట్లుగా రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ వైపు నుంచి ఎన్నికల తర్వాత ఆయనకు రాజకీయంగా సహకారం లభించకపోవడం, జగన్ కూడా పట్టించుకోకపోవడంతో పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఇక రాజకీయాల్లో ఉండనని ఆయన చెబుతున్నారు. సామాజిక సేవాకార్యక్రమాలుచేస్తానని అంటున్నారు.

## వాక్‌విత్ నేషన్....

**కాకినాడ, డిసెంబర్ 28, పెన్ పవర్: :** కాకినాడ జేఎన్‌టీయూ అంటే సాంకేతిక విద్యలో తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరుంది. ఇక్కడ చదివిన ఎంతో మంది సాంకేతిక రంగాల్లో ఎనలేని కీర్తిని సంపాదించిన వారు ఉన్నారు. వేల మంది దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. అటువంటి కీర్తిప్రతిష్టలు కలిగిన కాకినాడ జేఎన్‌టీయూ అభివృద్ధిపరంగానే కాకుండా యూనివర్సిటీ ప్రత్యేకతను చూపించేందుకు చాలా మంది పూర్వవిద్యార్థులు తమ భాగస్వామ్యపాత్ర పోషిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే దేశంలో ఏ విశ్వవిద్యాలయంలోనూ కనిపించని విధంగా జేఎన్‌టీయూకేలో ఏకంగా 194 దేశాల జాతీయపతాకాలను ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. జెనీవా, న్యూయార్క్, సియోల్, షాంఘై, శాంటోడోమింగ్‌లో ఉండే జాతీయ పతాకాల సమ్మేళనం మన దేశంలో తొలిసారిగా కాకినాడ జేఎన్‌టీయూలో ఏర్పాటుచేశారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీటిని ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ కేవీఎస్‌జీ మురళీకృష్ణ ఆవిష్కరించారు. జేఎన్‌టీయూకే ప్రాంగణంలో 194 దేశాల జెండాలు ఆవిష్కరించడం వెనుక పూర్వవిద్యార్థి, సుందర్ అసోసియేట్స్ ఛైర్మన్ బాదం సుందరరావు ఉన్నారు. ఆయన సహకారంతో వాక్‌విత్ నేషన్స్ పేరుతో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో చేసిన ఈ జెండాల ఏర్పాటు వెనుక ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్రం స్ఫూర్తి ఉందని వీసీ మురళీ కృష్ణ తెలిపారు. వసుధైక కుటుంబమే దీని ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. పూర్వ విద్యార్థిగా తన విశ్వవిద్యాలయంలో ఈ 194 జెండాల ప్రాజెక్టును సొంత ఖర్చుతో ఏర్పాటు చేసినట్లు పూర్వవిద్యార్థి బాదం సుందరరావు తెలిపారు. జేఎన్‌టీయూకే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 194 దేశాల జెండాల వివరాలు తెలుసుకునేలా ప్రతీ జెండా స్తంభానికి ఒక క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ సమైక్యత నినాదమే కాకుండా అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితిలో గుర్తింపు పొందిన దేశ పరిస్థితులు తెలుసుకోవచ్చు. దీనిని స్కాన్ చేస్తే ఆ జెండా. దేశం వివరాలు అన్నీ తెలుసుకోవచ్చు. ఇవన్నీ సమాన ఎత్తులో ఏర్పాటు చేయడమే కాకుండా అక్షర క్రమంలో ఉంచారు. దేశ భౌగోళిక పరిస్థితి, కరెన్సీ, ఇతర వివరాలు ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 194 దేశాల జెండాలు రెపరెపలాడుతూ అందరి దృష్టిని ఆకర్షించాయి.

## నాలుగో టెస్టులో ఓడినా లేదా డ్రాగా ముగిసినా.. భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్‌కి వెళ్లాలంటే.. సమీకరణాలు ఇలా!

- **ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో టాప్‌లో సఫారీలు**
- **రెండు, మూడు స్థానాల్లో వరుసగా ఆసీస్, భారత్**
- **బీజీటీ సిరీస్‌ను 3-1 తేడాతో గెలిస్తే నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కి భారత్**
- **ఒకవేళ రోహిత్ సేన ఈ మ్యాచులో ఓడిన లేదా డ్రాగా ముగిసిన మనకు ఛాన్స్**
- **పాక్, దక్షిణాఫ్రికా సిరీస్.. శ్రీలంకతో ఆస్ట్రేలియా ఆడే సిరీస్ ఫలితాల ద్వారా నిర్ధారణ**

మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో ఆతిథ్య జట్టుకు టీమిండియా దీటుగానే బదులిస్తోంది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లు కోల్పోయి 358 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో నితీశ్ కుమార్ రెడ్డి అజేయ శతకం (105 నాటౌట్)తో జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (50)తో కలిసి 127 పరుగుల అమూల్యమైన భాగస్వామ్యం అందించాడు.

ఎనిమిది, తొమ్మిది స్థానాలలో బ్యాటింగ్‌కి వచ్చిన ఈ ద్వయం అద్భుతమైన పోరాటపటిమ, సమన్వయంతో ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంది. రెండో రోజు ఆట తర్వాత ఈ మ్యాచ్ భారత్ చేయి దాటిపోయిందనే అందరూ అనుకున్నారు. కానీ, మూడోరోజు నితీశ్, సుందర్ జోడీ అద్భుతంగా ఆడి, మ్యాచ్‌ను దాదాపు కాపాడారు. దాంతో భారత అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.

ఇదిలా ఉంటే... ఈ మ్యాచ్ ఫలితం ఇరు జట్లకు ఎంతో కీలకం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కి వెళ్లాలంటే ఆసీస్, భారత్‌కు ఈ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా మొదటి స్థానంలో ఉంటే... ఆస్ట్రేలియా, భారత్ వరుసగా రెండు, మూడో స్థానంలో ఉన్నాయి. ఇక భారత్ ప్రస్తుతం జరుగుతున్న బీజీటీ సిరీస్‌ను 3-1 తేడాతో గెలిస్తే, ఎలాంటి సమీకరణాలతో పనిలేకుండా నేరుగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కి వెళుతుంది.

ఒకవేళ రోహిత్ సేన ఈ మ్యాచ్ లో ఓడినా లేదా డ్రాగా ముగిసినా కూడా మనకు డబ్ల్యూటీసీ ఫైనల్ వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కానీ, దానికోసం ఇతర జట్లు ఆడే రెండు టెస్టు సిరీస్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అవి... ప్రస్తుతం జరుగుతున్న పాకిస్థాన్, దక్షిణాఫ్రికా సిరీస్ ఒకటి, త్వరలో శ్రీలంకతో ఆస్ట్రేలియా ఆడే సిరీస్ మరొకటి... ఈ టెస్టు సిరీస్ ల ఫలితాలు కీలకం కానున్నాయి.

ఈ రెండు సిరీస్‌ల ఫలితాల ఆధారంగా టీమిండియా ఫైనల్‌కి వెళ్లేందుకు కావాల్సిన సమీకరణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం...

ఇదివరకు చెప్పినట్టు బీజీటీలో భారత్ 3-1తో గెలిస్తే నేరుగా ఫైనల్‌కి వెళుతుంది.

ఒకవేళ భారత జట్టు 2-1తో గెలిస్తే... ఆసీస్‌తో జరిగే రెండు మ్యాచ్ ల సిరీస్‌లో శ్రీలంక తప్పనిసరిగా ఒక మ్యాచ్ డ్రా చేయాల్సి ఉంటుంది. లేదా దక్షిణాఫ్రికాపై పాకిస్థాన్ రెండు మ్యాచ్ ల సిరీస్‌ను గెలవాల్సిందే.

ఒకవేళ టీమిండియా 2-2తో సమం చేసిన పక్షంలో శ్రీలంక తప్పనిసరిగా ఆసీస్‌ను ఓడించాల్సి ఉంటుంది. లేదా దక్షిణాఫ్రికాపై పాక్ 2-0 తేడాతో సిరీస్ విజయం సాధించాలి.

ఒకవేళ భారత్ 1-1 తో సమం చేస్తే... ఆస్ట్రేలియాను శ్రీలంక 1-0 తేడాతో ఓడించాలి. లేదా పాకిస్థాన్.. సఫారీలపై 2-0తో సిరీస్ గెలవాలి.

ఒకవేళ భారత్ బీజీటీ సిరీస్‌ను కోల్పోతే మాత్రం డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే. అప్పుడు ఆసీస్, దక్షిణాఫ్రికా ఫైనల్‌కి వెళతాయి.



## తెలుగుతేజం నితీశ్ రెడ్డి శతకం... భారత క్రికెట్ దిగ్గజం గవాస్కర్ స్టాండింగ్ ఒవేషన్...

**మెల్‌బోర్న్‌లో సెంచరీతో అదరగొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి**

**తెలుగు తేజంపై ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు**

**నితీశ్ సెంచరీ చేయగానే సునీల్ గవాస్కర్ స్టాండింగ్ ఒవేషన్**

**భారత క్రికెట్‌కు దొరికిన మరో టాలెంటెడ్ ప్లేయర్ అని కితాబు**





ప్రతిష్ఠాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో సెంచరీతో అదరగొట్టిన 21 ఏళ్ల నితీశ్ కుమార్ రెడ్డి పేరు ఇప్పుడు మార్మోగిపోతోంది. బాక్సింగ్ డే టెస్టు మూడో రోజు ఆటలో ఇదే హైలైట్‌గా నిలిచింది. కెరీర్‌లో నాలుగో టెస్టు ఆడుతున్న యువ ఆటగాడు... ఆతిథ్య జట్టు బలమైన బౌలింగ్ లైనప్ ను ఎదుర్కొని మరీ శతకం బాదడం విశేషం. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్ వచ్చి, అది కూడా జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఈ సెంచరీ సాధించడం నిజంగా అభినందనీయం.అందుకే ఈ తెలుగుతేజంపై ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఇక నితీశ్ కుమార్ రెడ్డి బౌండరీతో శతకం పూర్తి చేయగానే కామెంట్రీ బాక్స్ లో ఉన్న భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చాడు. ఉత్సాహంతో ఉరకలేస్తూ కామెంట్రీ చెప్పాడు. సూపర్బ్ ఇన్నింగ్స్.. భారత క్రికెట్‌కు దొరికిన మరో యంగ్ టాలెంట్ అంటూ ప్రశంసించాడు. గ్రేట్ టాలెంట్, టెంపర్ మెంట్‌ల కలయిక అని కితాబిచ్చాడు. ఇలాంటి సెంచరీలు నితీశ్ రెడ్డి మరిన్ని సాధించాలని లిటిల్ మాస్టర్ ఆకాంక్షించాడు.

## మొదటి టెస్టు నుంచే నన్ను ఆకట్టుకున్నాడు: నితీశ్ టెస్టు సెంచరీపై సచిన్ స్పందన



**ఆస్ట్రేలియాపై సెంచరీ కొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి**

**సర్వత్రా ప్రశంసల వర్షం**

**నితీశ్ ను అభినందించిన సచిన్**


**ప్రశాంతంగా ఆడుతూనే టెంపర్ మెంట్ చూపిస్తున్నాడని కితాబు**

పెద్దగా అంతర్జాతీయ అనుభవం లేనప్పటికీ, ఆస్ట్రేలియా వంటి బలమైన జట్టుపై టెస్టుల్లో సెంచరీ సాధించడం ద్వారా తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి తన గురించి అందరూ మాట్లాడుకునేలా చేశాడు. టీమిండియా-ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్టు మూడో రోజు ఆటలో నితీశ్ సెంచరీనే హైలైట్. ఎనిమిదో స్థానంలో వచ్చి సెంచరీ సాధించడం ఈ ఆంధ్రా క్రికెటర్ దృఢ సంకల్పాన్ని చాటుతోంది. కాగా, నితీశ్ కు టెస్టుల్లో ఇదే తొలి సెంచరీ. దాంతో అతడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. నితీశ్ ఘనతపై భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ కూడా స్పందించాడు. నితీశ్ ఆడిన ఈ ఇన్నింగ్స్ గుర్తుండిపోతుందని ట్వీట్ చేశాడు. “నితీశ్ నన్ను మొదటి నుంచి ఆకట్టుకున్నాడు. ప్రశాంతంగా ఆడుతూనే, తన టెంపర్ మెంట్ ను చూపిస్తున్నాడు. ఇవాళ తన ఆటతీరును ఉన్నతస్థాయికి తీసుకెళ్లి సిరీస్ లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇక, వాషింగ్టన్ సుందర్ శక్తిమేర అద్భుతంగా ఆడి సహకారం అందించాడు... ఇద్దరూ బాగా ఆడారు” అంటూ సచిన్ అభినందించాడు.

## బోయపాటి నెక్ట్స్ టార్గెట్ కూడా ఫిక్సైపోయిందా!



నలుపు రంగులో ప్రగ్యా జైస్వాల్ అద్భుతమైన పోజులు



**బోయపాటి తదుపరి చిత్రం కూడా కన్ఫమ్**

అయినట్లేనా? అదీ నందమూరి నటసింహంతోనే ఉండబోతుందా? అంటే అవుననే తెలుస్తోంది. కాకపోతే ఇందులో కాస్త మార్పు రాబోతుంది.

బాలయ్యతో పాటు మెగాస్టార్ చిరంజీవి కూడా జాయిన్ అయ్యే అవకాశం ఉంది. ఇద్దరి కాంబినేషన్ లో భారీ మల్టీస్టారర్ కు చిరంజీవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన సంగతి తెలిసిందే. పబ్లిక్ గానే బోయపాటిని ఇద్దరి ఇమేజ్ కి తగ్గ స్టోరీ సిద్దం చేయమని చెప్పేసారు.

ఇంత గొప్ప అవకాశం కేవలం బోయపాటి కి మాత్రమే చిరంజీవి అందించారు. ఎంతో మంది డైరెక్టర్లు ఉన్నా? వాళ్లందర్నీ పక్కనబెట్టి ఆ ఛాన్స్ నీదే అంటూ పబ్లిక్ గా చెప్పారు. మరి ఈ ఛాన్స్ బోయపాటి ఎందుకు వదులు కుంటాడు? బాలయ్యకే కొత్త ఇమేజ్ ని తీసుకొచ్చిన బోయపాటి ఆ ఇద్దర్నీ తెరపై చూపించడానికి ఇంకే స్థాయిలో కసరత్తులు చేస్తాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరి మాస్ ఇమేజ్ కి తగ్గ స్టోరీ సిద్దం చేయడం అంత సులభం కాదు.

దీనిపై బోయపాటి చాలా వర్క్ చేయాల్సి ఉంటుంది. అయితే 'అఖండ తాంవడం' తర్వాత ఈప్రాజెక్ట్ పై బోయపాటి పని మొదలు పెడతారని ఆయన సన్నిహిత వర్గాల సమాచారం.

ప్రస్తుతం బాలయ్య హీరోగా 'అఖండ తావడం' మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. ఆ సినిమా సెట్స్ లో ఉంది. ఈ సినిమాతో పెద్ద హిట్ కొట్టాలన్నది బోయపాటి ప్లాన్ . ఇంతవరకూ ఆ కాంబినేషన్ ఫెయిలైంది లేదు. సింహా, లెజెండ్, అఖండ మూడు చిత్రాలతో హ్యాట్రిక్ నమోదు చేసారు. 'అఖండ తాండవం'తో నాల్గవ హిట్ ఇచ్చి డబుల్ హ్యాట్రిక్ లైన్ వేయాలని చూస్తున్నారు. అఖండ తావడం షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసి దసరాకి రిలీజ్ చేయాలనుకుంటున్నారు. అనంతరం బోయపాటి చిరు-బాలయ్య ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టే అవకాశం ఉంది. అటుపై చిత్రాన్ని 2026లో రిలీజ్ చేసే ఛాన్స్ ఉంది.



మాళవికా మోహనన్ లుక్స్ మెస్మరైజింగ్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com